**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM


సంపుటి:04 | సంచిక:346 | మంగళవారం జూలై 21, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అక్రమాలపై లేని తుది చర్యలు!

## థర్డ్ పార్టీ విచారణ పూర్తయినా నిలిచిపోయిన ఫైల్.. అధికారుల తీరుపై ఎర్రగుంట గ్రామస్థుల ఆవేదన

**అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం, ఎర్రగుంట:**

ఎర్రగుంట గ్రామ అంగన్‌వాడీ కేంద్రం (కేంద్రం నం. 1211270)లో జరుగుతున్న అక్రమాలపై గ్రామస్తులు సమర్పించిన ఫిర్యాదులు, ఆధారాలు, జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం తో పాటు సంబంధిత అధికారులకు పలుమార్లు వినతులు అందజేసినా, ఐదు నెలలు గడిచినా ఇప్పటికీ తుది నిర్ణయం వెలువడకపోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.






అంగన్‌వాడీ కేంద్రం నం. 1211270 అంశంపై సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఎర్రగుంట గ్రామ సర్పంచ్ అరుణ.



జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ఎర్రగుంట్ల అంగన్‌వాడీ కేంద్రం నం. 1211270 అంశంపై వినతిపత్రం సమర్పిస్తున్న సుధీర్ రెడ్డి.



పీడీ (ICDS) గారికి అంగన్‌వాడీ కేంద్రం నం. 1211270 లో జరిగిన అక్రమ ల గురించి వివరిస్తున్న సుధీర్ రెడ్డి.

**అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి.. గ్రామస్తులు డిమాండ్**

2లో

# ఏపీలో ఆక్వా రంగాన్ని ఆదుకోండి..

## ముగ్గురు కేంద్రమంత్రులకు చంద్రబాబు లేఖలు



ఏపీలో ఆక్వా రంగం, రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు.



**జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి**

రాజీవ్ రంజన్‌సింగ్, కేంద్రమంత్రి, మత్స్యశాఖ

జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్‌ను దిగుమతి చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలి.

ఏపీ నుంచి ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు

పీయూష్ గోయల్, కేంద్రమంత్రి, వాణిజ్యశాఖ

**ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులకు మరింత సహకారం అందించాలి.**

ఆక్వా రంగంపై జీఎస్టీని 18% నుంచి 5%కు తగ్గించాలి.

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలి.రంగానికి ఆర్థిక ఊతం అందించాలి.




- అమరావతిలో ఎన్‌ఎఫ్‌డీబీ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు
- జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్‌ఎఫ్‌డీబీ) ప్రాంతీయ కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.
- నెక్కల్లులో 7.89 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు సీఎం తెలిపారు.
- నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని కోరారు.
- 2028 నాటికి ప్రాంతీయ కార్యాలయం, అక్వేరియం, శిక్షణ కేంద్రాలను పూర్తి చేయాలని విజ్ఞప్తి.
- ఈ కేంద్రం బ్లూ ఎకానమీ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.

రొయ్యల మేత తయారీదారులకు తగిన వెసులుబాటు కల్పించాలి.

2లో

**రైతు, అక్వా రంగాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం – సీఎం చంద్రబాబు**

అమరావతి: ఏపీలో ఆక్వా, రైతు సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు (జష్టుఅంతీఘఝఎబ) కోరారు. ఈ మేరకు ముగ్గురు కేంద్రమంత్రులకు ఆయన వేర్వేరుగా లేఖలు రాశారు. జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్‌ను దిగుమతి చేసుకునేందుకు రొయ్యల మేత తయారీదారులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌ను సీఎం కోరారు. ఆక్వా రంగాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని.. ఏపీ నుంచి ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు విజ్ఞప్తి చేశారు. ఆక్వా రంగంలో జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు కోరారు.

**అమరావతిలో ఎన్‌ఎఫ్‌డీబీ కార్యాలయం ఏర్పాటు చేయాలి**

రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు ఎప్పటికప్పుడు సహకారం అందించేందుకు వీలుగా జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్‌ఎఫ్‌డీబీ) ప్రాంతీయ కార్యాలయాన్ని రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని సీఎం మరో లేఖలో కేంద్రమంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌ను కోరారు.

## పామాయిల్ పెంపకం

# రైతులకు ఎంతో మేలు

- వర్షాభావంలోనూ పంటరకు ఢోకా లేదు
- పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం
- అంజనాపురంలో గోద్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- మంత్రి తుమ్మలతో కలసి ప్రారంభించిన భట్టి



పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కలిసి ప్రారంభించారు.

# సంపాదకీయం

## హే రామ్.. హే రావణ్.. ఇంత విద్వేషమా?

హే రామ్! హే రావణ్!... ఇంత విద్వేషాలు అవసరమా? కుల, మత, ప్రాంతాల వారీగా ఏమిటీ విష జ్వాలలు? తెలుగునాట, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు ఎవరి కోసం? విద్వేషపూరిత వాతావరణం సృష్టిస్తున్నది ఎవరు? దీనివల్ల ఎవరికి ప్రయోజనం? సోషల్ మీడియాను ఇంతలా దుర్వినియోగం చేస్తున్నది ఎవరు? భూమి మీద ఉన్నవారు సరిపోలేదని పురాణాల్లోని పాత్రలను కూడా వివాదాల్లోకి లాగాల్సిన అవసరం ఎవరికొచ్చింది? వాల్మీకి విరచిత రామాయణంలోని శ్రీరాముడిని, రావణ బ్రహ్మను కూడా తుచ్ఛ రాజకీయాలకోసం ముడి సరుకుగా వాడుకోవడం ఏమిటి? హిందువులు దైవ స్వరూపుడిగా కొలిచే శ్రీరాముడిని కించపరిస్తే వచ్చేది ఏమిటి? ఆ క్రమంలో రావణ బ్రహ్మను కూడా వాడుకోవడం ఏమిటి? పురాణాలను వివాదాస్పదం చేయడం వలన ప్రయోజనం ఏమిటి? వ్యాసుడు రచించిన మహాభారతంలోని సంఘటనలు, సన్నివేశాలను కూడా కించపరచడం ఏమిటి? ఈ పోకడలు అభ్యుదయ భావాలకు చిహ్నమా? హేతువాదానికి దీన్ని ప్రాతిపదికగా చెప్పుకోవచ్చా? ఎవరికోసమో ఇంకెవరో ఇంత సంకుచితంగా ఆలోచించడం, విద్వేషాలను ప్రచారం చేయడం ఆదర్శ భావాలకు ప్రతీక అవుతుందా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం దాటినా తెలంగాణ వాదులమని చెప్పుకొనే కొందరికి ఆంధ్రా వారిపై అంత అక్కసు ఎందుకు? ఆంధ్రా వారికి తెలంగాణ వాదులపై కినుక ఇంకా అవసరమా? ఒకటి రెండు రాజకీయ పార్టీలకోసం ప్రజల మధ్య విభజన గీతలు గీస్తూ విద్వేషాలను ఎగదోయడం ఏమిటి? రాజకీయ విమర్శలకు--వ్యక్తిగత దూషణలకు మధ్య తేడా ఉండదా? ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా చోటుచేసుకుంటున్న తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. భాష--యాసలను కించపరచడం ఎలా అభ్యంతరకరమో హిందూ మత గ్రంథాలను అవమానించడం కూడా అంతే ఆక్షేపణీయం. ఈ పోకడల వల్ల ఒకటి రెండు రాజకీయ పార్టీలకు తాత్కాలిక ప్రయోజనం చేకూరవచ్చుగానీ దీర్ఘకాలంలో దాని వల్ల కలిగే అనర్థాల గురించి ఆలోచించరా? అధికారంలోకి రావాలనుకుంటున్న వారికిగానీ, అధికారంలో ఉన్నవారికిగానీ ఈ ధోరణులను అరికట్టాల్సిన బాధ్యత లేదా? సంక్షేమ పథకాల పేరిట అడ్డగోలుగా ఉచితాలను ప్రకటిస్తూ ప్రజలను సోమరిపోతులుగా చేయడమే కాకుండా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసిన, చేస్తున్న రాజకీయ పార్టీలు... ఇప్పుడు మత ప్రాతిపదికన ప్రజలను చీల్చి ఏమి సాధించాలనుకుంటున్నాయి? కారణం ఏమైనా కొంతమంది యువతీ యువకులు రాజకీయ పార్టీల చేతిలో పావులుగా మారి సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోతున్నారు. తెలంగాణలో మరుగునపడుతున్న తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి ప్రయత్నం జరుగుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో కుల మత ప్రాతిపదికన విభజన సృష్టించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో జోసెఫ్ అలియాస్ రావణ్ అనే వ్యక్తి సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియోలు, వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. ఈ వివాదం చినికి చినికి గాలివానగా మారింది. పోలీసులు అతడిని 'ఉపా' చట్టం కింద అరెస్టు చేశారు. దీంతో రావణ్ అనే వ్యక్తికి అనుకూలంగా, వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఎవరికి తోచినట్టు వారు పోస్టులు, వీడియోలు పెడుతున్నారు. మరోవైపు తమ మత గ్రంథాలను, దేవుళ్లను కించపరచడంపై హిందువులు మండిపడుతున్నారు.

**ఎందుకీ వైపరీత్యం...**

రాజకీయ ప్రయోజనాల వేటలో మత గ్రంథాల జోలికి వెళ్లడం ఎందుకో? రంధ్రాన్వేషణ చేయడం మొదలు పెడితే ప్రతి మత గ్రంథంలోనూ లోపాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడిని హిందువులు దైవంగా పూజిస్తారు. అలాంటి శ్రీరాముడిని కించపరుస్తూ మాట్లాడటం వల్ల హిందువులు సహజంగానే బాధపడతారు. శ్రీరాముడి పాత్రలోని ఔన్నత్యాన్ని గుర్తించకుండా లోపాలను మాత్రమే ఎత్తిచూపడం వల్ల సమాజానికి కలిగే ప్రయోజనం ఏమిటి? ఒక మతం వారు మరో మతానికి చెందిన ఆరాధ్య దైవాలను కించపరుస్తూ పోతే పరిస్థితి ఎక్కడికి దారి తీస్తుందో అర్థమవుతోందా? తండ్రి మాట జవదాటని, ఆడిన మాట తప్పని మహోన్నతుడిగా శ్రీరాముడిని వాల్మీకి ఆవిష్కరించారు. అందుకే శ్రీరాముడిని పురుషోత్తముడిగా హిందువులు ఆరాధిస్తారు. శ్రీరాముడు అరణ్యవాసం చేసినా, సీత చేత అగ్నిప్రవేశం చేయించినా అందులో అద్భుత సందేశం ఉందని నమ్ముతారు. దీనివల్ల క్రైస్తవాన్ని స్వీకరించిన జోసెఫ్ అనే వ్యక్తికిగానీ, అతడిని సమర్థించే వారికిగానీ వచ్చే నష్టం ఏమిటో తెలియదు. శ్రీరాముడిని వెక్కిరిస్తున్నామని అనుకొని తమ పేర్లను రావణ్‌గా మార్చుకుంటున్న వారికి రామాయణంలోని రావణ బ్రహ్మ క్యారెక్టర్ ఔన్నత్యం గురించి ఏ మాత్రమూ తెలియదనుకోవాలి. రావణ బ్రహ్మ రాక్షసుడు కాదు! అణువణువునా శివ భక్తిని నింపుకొన్నవాడు. శూర్పణఖ ముక్కూ చెవులూ కోశారన్న కోపంతో సీతను అపహరించడమే రావణ బ్రహ్మ చేసిన అపరాధం. అపహరించిన సాధ్వి సీత చిటికెన వేలు కూడా అతను ముట్టుకోలేదు. అవకాశం ఉండి కూడా ఆమెను తాకలేదు. త్రేతాయుగ ధర్మం ప్రకారం పరస్త్రీని అపహరించడం, వాంఛించడం మహాపాపం అని చెప్పడం కోసమే వాల్మీకి ఆ సన్నివేశాన్ని సృష్టించి ఉంటారు. తన చావుకు తనతోనే ముహూర్తం పెట్టిస్తున్నారని తెలిసి కూడా ముహూర్తం పెట్టుకున్న మహోన్నత పాత్ర రావణ బ్రహ్మది. పురాణాల్లోని సంఘటనలు, సన్నివేశాల్లోని పరమార్థం తెలుసుకోకుండా వెకిలి వ్యాఖ్యలు చేయడం... అలా చేస్తున్న వారి అల్పత్వానికి నిదర్శనం అవుతుందే తప్ప పౌరాణిక పాత్రల ఔన్నత్యం ఏ మాత్రం తగ్గదు. మహాభారతాన్నే తీసుకుందాం. మనుషుల్లోని బలాలు బలహీనతలన్నీ మహా భారతంలోని పాత్రలలో కనిపిస్తాయి. సర్వకాల సర్వావస్థలకూ వర్తించే మహాభారతాన్ని మించిన గ్రంథం మరొకటి ఉంటుందా? వ్యాసుడిని మించిన రచయిత మరొకరు కనిపిస్తారా? అని ప్రశ్నించుకోవాలి.

## హత్యాయత్నం కేసులో నలుగురికి ఐదేళ్ల జైలు శిక్ష

● కుషాయిగూడ కోర్టు తీర్పు.. ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా

మల్కాజ్‌గిరిజులై 20 (జనసముద్రం న్యూస్ ):



మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో 2019లో నమోదైన హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులకు కుషాయిగూడ కోర్టు ఐదేళ్ల సాధారణ జైలు శిక్ష విధించింది. ఐపీసీ సెక్షన్లు 307, 120(బీ), 34 కింద నమోదైన ఈ కేసులో నిందితులు బి. రామ్‌కుమార్, ఎం. కళ్యాణి, ఎస్. రాజమహేందర్, ఎస్. సోమయాజులు అలియాస్ శ్రీనివాస్‌లను దోషులుగా నిర్ధారించిన న్యాయస్థానం ఒక్కొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. ఈ కేసు దర్యాప్తును అప్పటి దర్యాప్తు అధికారులు సీహెచ్. వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి నిర్వహించగా, ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవికుమార్, సుశీల మయూరి వాదనలు వినిపించారు. దర్యాప్తు బృందం, సీడీవోలు, సమన్ల సిబ్బంది, లైజన్ అధికారుల సమన్వయంతో కేసు విజయవంతంగా ముగిసినట్లు పోలీసులు తెలిపారు.

## అనంతపురం జిల్లా: ఐదు నెలలు గడిచినా అంగన్‌వాడీ కేంద్రం అక్రమాలపై లేని తుది చర్యలు

మొదటిపేజీ తరువాయి

### థర్డ్ పార్టీ విచారణ పూర్తయినా నిలిచిపోయిన ఫైల్.. అధికారుల తీరుపై ఎర్రగుంట గ్రామస్తుల ఆవేదన

**అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం, ఎర్రగుంట:**
బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామస్తులు అందించిన ఆధారాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీడీపీవో మరియు స్పెషల్ ఆఫీసర్ ద్వారా థర్డ్ పార్టీ విచారణ నిర్వహించి నివేదికను పీడీ కార్యాలయానికి సమర్పించినప్పటికీ, రెండు నెలలకు పైగా గడిచినా ఫైల్ ముందుకు కదలకుండా తుది నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.

ఫిర్యాదు నమోదై ఐదు నెలలు పూర్తయినా సంబంధిత ఫిర్యాదుపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోకపోవడం, అలాగే బాధ్యులపై ఎలాంటి తుది శాఖాపరమైన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అధికార యంత్రాంగంపై విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సర్పంచ్ వినతిపత్రానికీ స్పందన కరువు

ఇదే అంశంపై ఎర్రగుంట గ్రామ సర్పంచ్ అరుణ కూడా గ్రామ ప్రజల తరఫున సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పిస్తూ, అంగన్‌వాడీ కేంద్రం నం. 1211270 వల్ల గ్రామానికి ఎటువంటి ప్రయోజనం కలగడం లేదని, గ్రామస్తుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అయితే, ఆ వినతిపత్రంపై కూడా ఇప్పటివరకు స్పందన లేకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదుదారులపై బెదిరింపులు

అంతేకాకుండా, ఫిర్యాదు వెనక్కి తీసుకోకపోతే తప్పుడు కేసులు పెడతామని, వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తామని అంగన్‌వాడీ టీచర్ భర్త బెదిరిస్తున్నారని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై కూడా సంబంధిత అధికారులు స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామస్తులు లేవనెత్తుతున్న ప్రధాన ప్రశ్నలు


POINT
Massive Irregularities in Anganwadi Services


జనసముద్రం
అంగన్‌వాడీ అక్రమాల్లో 'సిడిపిఓ' హస్తం?


జనసముద్రం
అంగన్‌వాడీ అక్రమాల్లో
'సిడిపిఓ' హస్తం?


జనసముద్రం
అంగన్‌వాడీలో 'మనీ ట్రాప్'
చిన్నారుల నోరు కొడుతున్న వైనం!



థర్డ్ పార్టీ విచారణ పూర్తయిన తర్వాత కూడా ఫైల్ ఎందుకు నిలిచిపోయింది?
తుది నివేదికను జిల్లా కలెక్టర్‌కు ఎందుకు పంపడం లేదు?
విచారణ పూర్తయిన తర్వాత కూడా చర్యలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి?
గ్రామ సర్పంచ్ సమర్పించిన వినతిపై అధికారులు ఎందుకు స్పందించలేదు?
ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించే బాధ్యత ఎవరిది?

"బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సుధీర్ రెడ్డి చేసిన ఫిర్యాదులు, ఎర్రగుంట గ్రామ సర్పంచ్ అరుణ సమర్పించిన వినతులు కూడా అధికారుల దృష్టికి వెళ్లి తగిన స్పందన పొందకపోతే, సాధారణ ప్రజల ఫిర్యాదుల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలి" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ గారు ఈ అంశంపై స్వయంగా ఆరా తీసి, అంగన్‌వాడీ కేంద్రం నం. 1211270కు సంబంధించిన థర్డ్ పార్టీ విచారణ నివేదికను వెంటనే పరిశీలించి, వాస్తవాలు నిర్ధారితమైతే బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుని, రాప్తాడు మండలం ఎర్రగుంట గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు రాని దిగుబడి ఆయిల్ పామ్‌కు వచ్చిందని మంత్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు ప్రకృతి విపత్తులను కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దేశంలో 25 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ అవసరం ఉందని తెలిపారు. దేశంలో కేవలం 12 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. 1992లో ప్రారంభించిన పామాయిల్ సాగు ఇప్పటికి దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపే స్థాయికి వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. గతంలో పామాయిల్ టన్ను గెల ధర రూ.12000లు ఉంటే.. నేడు టన్ను ధర రూ.23 వేలకు పెరిగిందని వెల్లడించారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. ఖమ్మం జిల్లా అన్నదాతలకు ఓ వరమని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక రకాల పరిశ్రమలు ఇక్కడికి రాబోతున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## అన్ని వర్గాలనూ కాంగ్రెస్ మోసం చేసింది: కేటీఆర్

రాష్ట్రంలోని అన్నివర్గాలనూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. తెలంగాణ భవన్‌లో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌లోనే ఉంటానని చెప్పిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాటతప్పారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోచారంతోపాటు కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.

"కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయి.. మోటార్లు కాలిపోతున్నాయి. రైతులకు యూరియా అందించలేకపోతున్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు అన్నీ ఇళ్ల వద్దకే వచ్చేవి. రూ.2లక్షల రుణమాఫీ చేశామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. 30-40 శాతమైనా పూర్తిచేశారా? ఒక్క ఊరిలో అయినా వందశాతం రుణమాఫీ చేసినట్లు నిరూపించాలని సీఎం రేవంత్‌కు అసెంబ్లీలోనే సవాల్ విసిరా. కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతుబంధు వేశారు. కాళేశ్వరంపై మాట్లాడినవన్నీ అబద్ధాలే అని ప్రజలకు తెలిసిపోతుందనే రేవంత్ నీళ్లు వదలడం లేదు. మేడిగడ్డ బ్యారేజ్‌లో కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు ఎందుకు చేయలేదు? ఎల్‌నినో వస్తుందని ఆరు నెలల ముందే శాస్త్రవేత్తలు చెబితే.. ప్రభుత్వం ఇప్పుడు సమీక్షలు చేస్తోంది. సరైన ప్రణాళిక లేకుండా సీఎం పనిచేస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

## ఏపీలో ఆక్వా రంగాన్ని ఆదుకోండి.. ముగ్గురు కేంద్రమంత్రులకు చంద్రబాబు లేఖలు



అమరావతి: ఏపీలో ఆక్వా, రైతు సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు ముగ్గురు కేంద్రమంత్రులకు ఆయన వేర్వేరుగా లేఖలు రాశారు. జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్‌ను దిగుమతి చేసుకునేందుకు రొయ్యల మేత తయారీదారులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌ను సీఎం కోరారు. ఆక్వా రంగాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని.. ఏపీ నుంచి ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు విజ్ఞప్తి చేశారు. ఆక్వా రంగంలో జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు కోరారు.

**అమరావతిలో ఎన్ఎఫ్‌డీబీ కార్యాలయం ఏర్పాటు చేయాలి**

రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు ఎప్పటికప్పుడు సహకారం అందించేందుకు వీలుగా జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్ఎఫ్‌డీబీ) ప్రాంతీయ కార్యాలయాన్ని రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని సీఎం మరో లేఖలో కేంద్రమంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌ను కోరారు. ఈ ఏడాది జూన్ 5న విశాఖలో జరిగిన సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్ వర్క్‌షాప్‌లో అమరావతిలో ఎన్ఎఫ్‌డీబీ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చారన్నారు. రాజధాని పరిధిలోని నెక్కల్లులో 7.89 ఎకరాల ప్రభుత్వ భూమిని దీనికోసం కేటాయించామన్నారు. తక్షణం ఈ భూమిని స్వాధీనం చేసుకుని నిర్మాణాలు ప్రారంభించాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. 2028 నాటికి ప్రాంతీయ కార్యాలయం, అక్వేరియం, శిక్షణ కేంద్రాల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతీయ కేంద్రం బ్లూ ఎకానమీ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారుతుందన్నారు.

# నూతనంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఆర్కే పూడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 20**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ చౌరస్తా నుండి తులసి వనం ఔట్ లెట్ వరకు రూ.48 లక్షల 65 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జి డి పైప్ లైన్ నిర్మాణం పనులకు గౌరవ తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాస రావు మరియు జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ గారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో సోమవారం నాడు మహంకాళి నగర్ కాలనీలో రూ.48 లక్షల 65 వేల రూపాయల తో యు జి డి నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని బిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత



ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

కాలనీలలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని సోమవారం నాడు యు జి డి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్చేమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పి ఎస్ సి చైర్మన్ గాంధీ అన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యు జి జి పైప్ లైన్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జి ఎం హరిశంకర్, డీజీఎం శ్రీనివాస రాజు, మేనేజర్ అనిల్ మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లు లేని వారికి సొంత ఇల్లు కల నెరవేర్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 20**

కూకట్పల్లి పరిధిలో నిరుపేద కుటుంబాలకు సొంత ఇళ్లను అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పథకం ఇందిరమ్మ ఇళ్లు.. ఈ పథకం కింద ఇప్పటి వరకు గ్రామాల్లోనే ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం తాజాగా హైదరాబాద్‌లోని క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లో నివసించే అల్పాదాయ వర్గాల కోసం క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారికంగా శ్రీకారం చుట్టింది. సోమవారం నాడు జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో పాటు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హతల వివరాలతో కూడిన అధికారిక బ్రోచర్‌ను మంత్రులు విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతోనే ఈ ప్రాజెక్టును చేపట్టామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా సొంత స్థలం ఉన్న వారికి 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని.. ఇవి ఆగస్టు నాటికి 2 లక్షలకు పైగా పూర్తి కానున్నాయని తెలిపారు. రెండో విడతలో మరో 2.5 లక్షల ఇళ్లను ఇచ్చామని తెలిపారు. అయితే, అసలు ఇళ్ల స్థలం లేని నిరుపేదల కోసం ఇప్పుడు క్యూర్ ప్రాంతంలో ఇళ్లను



నిర్మించాలని నిర్ణయించాం అని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతిల్లు అందేలా.. ఎలాంటి లాభాపేక్ష, స్వార్థం లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ స్థలంలోనే ఈ ఇళ్లను నిర్మించి ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని 26 నియోజక వర్గాలల్లో 500 ఇళ్లను అపార్ట్‌మెంట్ తరహాలో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఒక్కో ఫ్లాట్ 500 చదరపు అడుగుల స్క్వేర్ ఫీట్ వైశాల్యంలో, అన్ని వసతులతో ఉంటుందని వెల్లడించారు. ఇక ఈ ఇండ్లకు అర్హులు ఎవరంటే.. ఏడాది ఆదయారం రూ. 6 లక్షలుగా ఉండి, సొంత ఇల్లు, స్థలం లేని వారిని ఈ పథకానికి అర్హులని తెలిపారు.

# నాణ్యతతో కూడిన పనులు వేగవంతం చేయాలి .

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారయణరెడ్డి.**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 50 పడకలసామాజిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వఆస్పత్రి పనులపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష
రామ్మోహన్ రెడ్డి, డిఈ,కోటయ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్.సూపర్డెంట్ డాక్టర్ నాగరాజు. హెచ్ఇవో తిరుపతి రెడ్డి.పిఆర్వో. దేవేందర్ రెడ్డి.లతో కలిసి స్వగృహంలో కీలక సమావేశం
నాణ్యతతో కూడిన వేగవంతమైన పనులు జరగాలి" ఎమ్మెల్యే ఆదేశం
ఎమ్మెల్యే స్వగృహంలోబి జరిగిన ఈ సమావేశానికి ఈఈ, డిఈ సూపర్డెంట్ .కలిసి ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి సంబంధిత అధికారులు హాజరయ్యారు.
సమావేశంలో ప్రధాన అంశాలు
ఆస్పత్రి నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు,



వివిధ విభాగాల ఏర్పాట్లు మరియు పనుల వేగంపై ఈఈ. డిఈ.సూపర్డెంట్ కలిసిబి ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు.
ఆమనగల్లు పట్టణ. మరియు పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , నిర్మాణ పనులను నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని.సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
ప్రజల ఆరోగ్య అవసరాలకు ఈ ఆస్పత్రి అత్యంత కీలకమైనదని, నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను .ఈ సందర్భంగా.వైద్య పరికరాలు, లిఫ్టు ఏర్పాటు , మార్చురి ఏర్పాటుతో పాటు గురించి ఆదేశాలు జారీ చేసి ఆసుపత్రి ఆవరణ ను ముందున్న రోడ్డు కన్నా ఎత్తుగా నిర్మించాలని సిహెచ్ సి భవనం వినియోగంలోకి తేవడానికి అసంపూర్తి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, టైల్స్ ను నాణ్యతతో వేసి ఆసుపత్రి భవనాన్ని అప్పగించాలని గుత్తేదారుని ఆదేశించారు.అదే విధంగా సిహెచ్ సి కి కావాల్సిన స్టాఫ్ క్యాడర్ స్ట్రెంత్ గురించి మంత్రి దామోదర రాజసింహ దగ్గరికి సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి చర్చిస్తామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో.. కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా. ఆమనగల్లు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి.ఎన్ఎస్ యుఐ .రాష్ట్ర కార్యదర్శి ఫరీద్.జూనియర్ అసిస్టెంట్ సాయి.ఆమనగల్లు.సిహెచ్ సి .సైట్ ఇంచార్జ్ శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి చట్టాలను గౌరవించాలి, చెన్నూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి. రవి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 20,2026:**

ప్రతి వ్యక్తి చట్టాలను గౌరవించాలని చెన్నూర్ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి పి. రవి అన్నారు, సోమవారం రోజున భీమారం మండలంలోని ఆరేపల్లి ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా జడ్జి పి. రవి, మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి పౌరునికి చట్టాలు ఒకే విధంగా ఉంటాయని, ప్రస్తుత కాలంలో అనేక ఆన్లైన్ మోసాలు జరుగుతున్నాయని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని, అన్నారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే పోలీసు వారిని సంప్రదించాలని, చట్టాన్ని చేతిలోకి



తీసుకోవద్దని, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆరెపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య, న్యాయవాదులు బండారి శ్రీనివాస్, కాగితపు మహేష్, పున్నం, కొప్పుల ప్రభాకర్, సంజీవ్, పాల్గొన్నారు

# బిజెవైయం జిల్లా అధ్యక్షులు నరేష్ చారికి ఘన సన్మానం

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

నూతనంగా బీజేవైఎం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన నరేష్ చారి. బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.
ఈ సందర్భంగా తల్లోజు ఆచారి.నూతన జిల్లా అధ్యక్షులు నరేష్ చారి. ఘనంగా సన్మానించి, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన జిల్లా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ సునీత ప్రశాంత్ నాయక్, కల్వకుర్తి కౌన్సిలర్ రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, సర్పంచ్ మహేష్ సర్కార్, ఆమనగల్ మండల అధ్యక్షులు కేకే శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో-కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, బీజేవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ రాజశేఖర్, రవి గౌడ్, పద్య నాయక్, సంజీవ నాయక్, సుమన్ నాయక్తో పాటు బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా పారశురాం గౌడ్ నియామకం



**జనసముద్రం జూలై 20**



జగిత్యాల జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా తెలంగాణ ఉద్యమకారుడు రాగుల పారశురాం గౌడ్ ను రాష్ట్ర అధ్యక్షుడు అమరగోని నర్సాగౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ నియమించారు. అనంతరం పారశురాం గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కొరకు వారికి రావలసినటువంటి సంక్షేమ ఫలలకు పూర్తి స్థాయిలో పని చెసి సంఘం అభివృద్ధికి గౌడ హక్కుల కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షునికి వర్కింగ్ ప్రెసిడెంట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యుల సన్మాన సమావేశానికి హాజరైన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 20**

అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీ ఫేస్ 2 నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ ఎన్నికైన సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలిసి కాలనీలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ రంగారెడ్డి జిల్లా డీసీసీ సెక్రటరీ సత్తూరి శిరీష , సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ గారు హాజరై నూతనంగా ఎన్నికైన కాలనీ ప్రెసిడెంట్ ని మరియు అసోసియేషన్ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్



మాట్లాడుతూ జయ శంకర్ కాలనీ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మీపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాలనీవాసుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పనిచేయాలని, అదేవిధంగా కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, కాలనీ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, రాజమణి, కె.విజయ్ కుమార్, ఐ.అంజలి, శివరాం, ప్రభాకర్, శాంతి, శ్యామ్, వినోద్, విజయలక్ష్మి కాలనీవాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# శివాపారాశక్తి పీఠం లో విశేష అభిషేకాలు హరతులు

- **శివయ్య కి పంచామృతాలు గంధం భాస్మాభిషేకాలతో ప్రత్యేక పూజలు**
- **శివ నామ స్మరణతో మారుమోగిన శివాపారాశక్తి పీఠం**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 20**

ఎల్లారెడ్డిపేట మండలం
రాచర్ల బొప్పాపూర్ గ్రామం లోని శివ పరాశక్తి పీఠం లో సోమవారం సందర్భంగా శివయ్య కి పంచామృతాలు గంధం భాస్మాభిషేకాలు శివ పరాశక్తి పీఠం నిర్వాహకులు కాసు మనోహర్రాజు ఘనంగా
నిర్వహించారు ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్దలతో అభిషేకాల్లో పాల్గొన్నారు
అభిషేకాలు అనంతరం ప్రత్యేకంగా సప్త హారతులు



అన్నప్రాసద వితరణ చేశారు

# సర్ ప్రక్రియను అందరూ వినియోగించుకోవాలి

- **కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్.**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

అమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డ్ లో విస్తృతంగా సర్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎలక్షన్ కమీషన్.
ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌లను తీసుకెళ్లిన ఓటర్లు వాటిని పూర్తిగా నింపి వీలైనంత త్వరగా సంబంధిత బిల్వోలకు తిరిగి అందజేయాలని. మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడు చుక్క అల్లాజీ గౌడు. కోరారు. అర్హుడైన ప్రతి ఓటరు ఈ కార్యక్రమంలో బాధ్యతాయుతంగా పాల్గొని ఓటరు జాబితా సవరణ



ప్రక్రియను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది.
మీకు ఎలాంటి సందేహాలు ఉన్న 189 బూత్ శాంతి నగర్ కాలనీ వార్డ్ ప్రజలు కో ఆప్షన్ సభ్యుడు చుక్కా అల్లాజీ గౌడ్. కార్యాలయం లేద హెల్ప్ లైన్ డిస్క్ కి సంప్రదించాలని కోరుకుంటున్న
హెల్ప్ లైన్ నెంబర్స్ :
1) 7386843533
2) 9346051228
అర్హుడైన ఓటరు పేరు సరైన వివరాలతో ఓటరు జాబితాలో ఉండటం అత్యంత అవసరం. పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే ఎన్యూమరేషన్ ఫారమ్‌ల ద్వారా సకాలంలో సరిచేసుకోవాలి. అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావడం వారి రాజ్యాంగబద్ధమైన హక్కుతో పాటు బాధ్యత కూడా. ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారమ్‌ను పూర్తిగా నింపి సంబంధిత బిల్వోలకు సకాలంలో అందజేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.
చుక్కా అల్లాజీ గౌడ్ తెలిపారు.

# సమగ్ర ఓటర్ సర్వే2026 ను కాంగ్రెస్ నాయకులు పర్యవేక్షించాలి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 20,2026:**

తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సమగ్ర ఓటర్ సర్వే 2026 ను కాంగ్రెస్ నాయకులు నిరంతరం పర్యవేక్షించాలని సమగ్ర ఓటర్ సర్వే2026 చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కొటియా నాయక్ అన్నారు, సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీ. రఘునాథరెడ్డి, జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి,తో



కలిసి జైపూర్ గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఓటర్ సర్వే ను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు అంబల్ల సంపత్ రెడ్డి, ఉన్నారు

# బ్రాహ్మణ సంక్షేమం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

**•బ్రాహ్మణులను నమ్మించి నట్టేట ముంచిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.**
**•బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్.**

నెల్లూరు, జులై 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.



నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఉచ్చి కూటమి ప్రభుత్వం చేస్తున్న బ్రాహ్మణ సంక్షేమాన్ని గణాంకాలతో సహా సోదాహరణంగా వైసీపీ విమర్శలను తిప్పికొట్టారు. వైసీపీ ప్రభుత్వంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ను బీసీ కార్పొరేషన్ లో కలిపి సిగ్గు లేకుండా మాట్లాడడం వైసీపీ అవివేకానికి నిదర్శనం అని అన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోని రాష్ట్ర దేవాదాయ శాఖ మాజీ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ నిన్న నెల్లూరులో ప్రెస్ మీట్ పెట్టి తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ మోసం చేసింది బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసింది అని మాట్లాడడం జరిగింది.

వైసీపీ పార్టీ వాళ్లకు ఒకటే సవాల్ చేస్తున్నాం బ్రాహ్మణ కార్పొరేషన్ స్థాపించింది ఎవరు ఏ ప్రభుత్వం చంద్రబాబునాయుడు 2015లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దేశంలోనే విస్తృతంగా ఎక్కడ జరగని విధంగా బ్రాహ్మణ సంక్షేమానికి అనేక పథకాలు పెడితే వాటిని బ్రాహ్మణ సామాజిక వర్గంతో అనుబంధంగా ఉన్నటువంటి దేవాదాయ శాఖతో నిర్వహిస్తూ ఉంటే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడంతోటే 2019లో బ్రాహ్మణులకు చేసినటువంటి ఘోరమైన మోసం బ్రాహ్మణ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ లో విలీనం చేయడం.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మా కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మా జిల్లా మంత్రి దేవాలయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఈరోజు బ్రాహ్మణ కార్పొరేషన్ ని మరలా దేవాలయ శాఖకు తీసుకొని వచ్చింది తెలుగుదేశం పార్టీ.

సిగ్గు లేకుండా బ్రాహ్మణ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ లో విలీనం చేసి మళ్ళా మాట్లాడతారా అని అడుగుతున్నాను.

బ్రాహ్మణ సంక్షేమం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాం.

చాలీచాలని జీతంతో ఉన్నటువంటి చిన్న దేవాలయాల అర్చకులకు 10 వేల నుంచి 15 వేల రూపాయల జీతం ఒకేసారి పెంచిన ఘనత కూటమి నేతృత్వంలోని చంద్రబాబునాయుడు ప్రభుత్వం అని తెలియచేస్తున్నాం.

రాష్ట్రంలో డి డి ఎన్ ధూప దీప నైవేద్యం కింద 5 వేలు ఉన్న పారితోషికాన్ని ఒకేసారి 10 వేల రూపాయలకు పెంచిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను.

రాష్ట్రంలో దేవాలయ వ్యవస్థను ధ్వంసం చేసి, దోపిడీ చేసి, రథాలను తగలబెట్టి విగ్రహాలను తలలు నరికి, సనాతన ధర్మానికి అపచారం చేసిన వైసిపి పార్టీ బ్రాహ్మణ సంక్షేమం గురించి మాట్లాడం గురివింద సామెత మాదిరి వుందన్నారు.

అంతర్వేది బిట్రగుంట్ల రథాలు తగలబెట్టడం విజయనగరం జిల్లా రామతీర్థం లో రాముడి విగ్రహం తల నరకడం, దుర్గమ్మ గుడిలో వెండి నందులు దొంగతనం చేయడం ఇవన్నీ ఎవరు చేశారు అని అడుగుతున్నాను.

టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుని గురించి మాట్లాడే స్థాయి వైసీపీ వాళ్లకు లేదు.

వైసీపీ పాలనలో తిరుమలలో ఏ విధంగా అరాచకాలు చేశారు, ఆఖరకు వెంకటేశ్వర స్వామికి నివేదన చేసేటటువంటి లడ్డులో వాడే నెయ్యిని కూడా కల్తీ చేసినటువంటి దోపిడీ పార్టీ వైసీపీ పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

తిరుమల తిరుపతి దేవస్థానంలో కూటమి పాలనలో లడ్డు ఏ విధంగా ఉందో, అన్న ప్రసాద వితరణ ఏవిధంగా ఉందో ఒక్కసారి భక్తుల్ని అడిగి తెలుసుకోమని సందర్భంగా తెలియజేస్తున్నానులక్షలాదిమంది తిరుమల కొండ మీదకు వచ్చినా గాని ఎవరికి ఇబ్బందులు లేకుండా అందరికీ దర్శనం చేయిస్తున్నటువంటి చైర్మన్ బిఆర్ నాయుడు ని విమర్శించే అర్హత వీళ్ళకి లేదని సందర్భంగా తెలియజేస్తాను.

రాష్ట్రంలో తల్లికి వందనం ద్వారా 2025-26 సంవత్సరానికి 27 కోట్ల 69 లక్షల 39 వేల రూపాయలు, ఫీజ్ రీ ఎంబర్స్మెంట్ ద్వారా 11 కోట్ల 74 లక్షల 13వేల రూపాయలు, బ్రాహ్మణ వృద్ధులు వితంతువులకు సామాజిక పెన్షన్ లు ఎన్టీఆర్ భరోసా కింద నెలకు 41 వేల మందికి 21 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఉచ్చి తెలిపారు. అదేవిధంగా బ్రాహ్మణ కార్పొరేషన్ కు అనుబంధంగా బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 2024 నుంచి 26 ఆర్థిక సంవత్సర కాలంలో 14, 397 మందికి 113,1,5,950 రూపాయలు రుణాలు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలియ చేస్తున్నాం.

ఈనెల 24వ తేదీ ఇచ్చే తల్లికి వందనం కార్యక్రమంలో వేలాదిమంది బ్రాహ్మణులకు ప్రయోజనం కలగడం లేదా అని అడుగుతున్నాను.

బ్రాహ్మణ సంక్షేమం గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదని ఆ విధంగా మాట్లాడితే గట్టిగా బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.

ఈ సమావేశంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, జిల్లా బిజెపి ధార్మిక సెల్ కన్వీనర్ సోమరాజు పల్లి నాగపణి శర్మ, జనసేన నాయకులు రంగనాయక స్వామి దేవస్థానం బోర్డు మెంబర్ శరవణ మహేష్, పెనుబర్తి సాయిరాం, రాఘవ విశ్వనాథం, కుప్పచ్చి చంద్రశేఖర రావు, సుధాకర్ శర్మ, హనుమంతరావు రాజు శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజు లేఖర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**•ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

నరసాపురం జులై 20 జనసముద్రం




నరసాపురం నియోజకవర్గానికి చెందిన దస్తావేజు లేఖర్ల సంఘం ప్రతినిధులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వినతిపత్రంలోని అంశాలను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ క్షుణ్ణంగా పరిశీలించి, దస్తావేజు లేఖర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా జి.ఓ నెం 396 అమలు వల్ల దస్తావేజు లేఖర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖ మంత్రులు మరియు ఉన్నతాధికారులతో చర్చించి, వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి ఎలాంటి భంగం కలగకుండా, వారి న్యాయమైన డిమాండ్లు, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ భరోసా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్ల సంఘం ప్రతినిధులు తమ సమస్యలను ఓర్పుగా ఆలకించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే కోడూరులో బుల్లెట్ చోరీ

**•పెట్రోల్ బంక్ ఎదురుగా పార్క్ చేసిన బైక్ మాయం**
**•పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు కాలేదని ఆరోపణ**

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 20 జనసముద్రం వ్యూస్






తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోరైల్వే కోడూరు పట్టణంలోని రద్దీగా ఉండే ప్రాంతంలోనే ఓ యువకుడి రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ బైక్ చోరీకి గురైంది. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు.

వివరాల్లోకి వెళితే.. తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం వివి కంద్రిక గ్రామానికి చెందిన శ్రీరామ్ నరేంద్ర(31) రైతు. 12.7.2026న రాత్రి సుమారు 8 గంటల సమయంలో కోడూరు పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా గల చికెన్ సెంటర్ వద్ద తన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ నెం. ఏపీ03 బీహెచ్ 0288ను పార్క్ చేశారు. అనంతరం బంధువులతో కలిసి హాస్పిటల్ నిమిత్తం తిరుపతికి వెళ్లారు.

మరుసటి రోజు అంటే 13.7.2026న రాత్రి 7.30 గంటలకు తిరిగి వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినా, బంధువులను అడిగినా ఎవరూ తీసుకెళ్లలేదని తెలిసింది. గుర్తుతెలియని వ్యక్తులు బైక్ ను ఎత్తుకెళ్లి ఉంటారని బాధితుడు అనుమానిస్తున్నారు. పోయిన బైక్ విలువ సుమారు రూ.1,50,000 ఉంటుందని తెలిపారు.

ఈ విషయంపై వెంటనే రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయలేదని శ్రీరామ్ నరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. బైక్ ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి ఇస్తానని ప్రకటించారు. సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.పట్టణంలోని ప్రధాన రహదారిపై, పగటి వేళల్లోనే ఇలాంటి చోరీలు జరుగుతుండటంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని దొంగలను పట్టుకోవాలని, బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# కోతులనడుమ లో హరితహారం విజయవంతం.. విస్తృతంగా మొక్కల పంపిణీ

ఎల్కతుర్తి, జూలై 20(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్ల లింగయ్య, వార్డు సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.హరితహారాన్ని ప్రజలందరూ ఉద్యమంగా స్వీకరించి విజయవంతం చేయాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ, పచ్చదనం ప్రాముఖ్యతను వివరిస్తూ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొంద్ర శీను, వార్డు సభ్యులు ఎర్రోళ్ల చైతన్య, మాట్ల కార్తీక్, ఎర్రోళ్ల హైమావతి, మాచర్ల పుష్ప, గ్రామ కార్యదర్శి హిమవంతు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, కారోబార్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాగులు,ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ పంపిణీ చేసిన యూత్ ఫర్ సేవ సంస్థ





జనసముద్రం న్యూస్ జూలై 20: డిండి :-

యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు ఒక బ్యాగ్,5నోట్ బుక్స్,స్టేషనరీ,డిక్షనరీతో మొత్తం12 వస్తువులతో కూడిన కిట్లను సోమవారం విద్యార్థులకు అందజేశారు. 8 వ తరగతి చదివే 30 మంది విద్యార్థులకు కిట్టుతో పాటు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ ను మండల విద్యాధికారి పగిడిపాటి నరసింహ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.గీతాంజలి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కిట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయలు మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా ట్రస్ట్ వారు విద్యార్థులపై చూపుతున్న ద్రాతృత్వానికి ట్రస్టు వారికి,మేనేజర్ అరవింద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్తే లక్ష్యం: మంత్రి నారాయణ

**•మెప్మా మహిళల వ్యాపారాభివృద్ధిపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తానని వెల్లడి**

నెల్లూరు, జులై 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.



ప్రతి ఇంటి నుంచి కనీసం ఒక మహిళా పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం విస్తృత అవకాశాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

నెల్లూరులోని చింతారెడ్డి పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం మెప్మా అధికారులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీఓలు), రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు), మహిళా సంఘాల సభ్యులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మెప్మా మహిళలు నిర్వహిస్తున్న వివిధ వ్యాపారాల పురోగతి, లావాదేవీలపై ఆరా తీశారు. జీవనోపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు పలు సూచనలు చేశారు.పట్టణ పేదరిక నిర్మూలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, లైవ్లీహుడ్ యూనిట్ల ద్వారా మహిళలకు స్థిరమైన ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. వ్యాపారాల్లో మహిళలపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.పాచిపని చేసుకునే మహిళ కూడా నేడు పారిశ్రామికవేత్తగా ఎదిగి కోట్ల రూపాయల టర్నోవర్ సాధిస్తోందని పేర్కొంటూ, మెప్మా మహిళలందరూ అలాంటి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వ్యాపారాల్లో రాజకీయాలను చొప్పించవద్దని, రిసోర్స్ పర్సన్లు నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా పనిచేయాలని సూచించారు. చిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలను గుర్తించి ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు.మెప్మా మహిళల్లో అత్యధికులు నిరుపేదలేనని, తాను కూడా పేదరికం నుంచి వచ్చిన వ్యక్తినేనని మంత్రి గుర్తుచేశారు. వారి కష్టాలు తనకు తెలుసని, వారి ఆర్థికాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూనే ఉంటానన్నారు. వారి పిల్లలకు విద్యనే నిజమైన ఆస్తిగా అందించాలనే ఉద్దేశంతో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 10 వేల సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

మెప్మాద ప్రతి నెలా సమీక్ష నిర్వహించి, లక్ష్యాల సాధనను పర్యవేక్షిస్తానని మంత్రి స్పష్టం చేశారు.సమీక్షలో మెప్మా ఏఎండి వెంకటేశ్వర్లు, పీడీ కిరణ్, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి






గోకవరం. జనసముద్ర న్యూస్ జులై. 20

గోకవరం కరెంట్ ఆఫీస్ వెళ్లే దారిలో ఉన్న ది.గోకవరం ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్విని చేసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యుల కోరారు. ప్రెస్ క్లబ్ దివంగత అధ్యక్షులు రౌతు పండు జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరంలో రాజమహేంద్రవరం సన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు పాల్గొననున్నారు. ఈ వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించి అనంతరం స్థానిక నాయకులకు, అధికారులకు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో గుండె వైద్య నిపుణులు ఎం సుధాకర్, న్యూరాలజిస్ట్ జమ్ము కోదండరాం, ప్రసూతి వైద్య నిపుణులు కే భాగ్య ప్రీతి , ఎముకల వైద్య నిపుణులు ఆర్ సి కార్తీక్ లో పాల్గొని వైద్యశాల అందిస్తారని పిఎంపి మండల శాఖ అధ్యక్షులు పి చిన్ని తెలిపారు. వీరితోపాటు రాజానగరం లెనోరా దంత వైద్య కళాశాల వైద్య నిపుణులు పాల్గొని ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు.

# విద్యతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకోవాలి



**•ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి**

భీమవరం జులై 20 జనసముద్రం ప్రతినిధి

విద్యార్థులు విద్యతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో సోమవారం “షైనింగ్ స్టార్స్--2026” అవార్డులను అందించారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ వ్యక్తి, కుటుంబం, సమాజ అభివృద్ధికి విద్యే మూలాధారమని, ఆస్తుల కంటే విద్యే శాశ్వత సంపద అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని అన్నారు.జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. విజయంతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంలో నాణ్యమైన విద్య అందించేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. జిల్లాలో 127 మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డులు, రూ.20 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందుకోవడం అభినందనీయమన్నారు.అనంతరం డిఈవో ఇ నారాయణ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 85.59 శాతం ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన 127మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు, ప్రశంసా పత్రాలు, ఒక్కొక్కరికి రూ 20 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.



# బ్రహ్మనాయుడు జడ్పీ హైస్కూల్ లో టేబుల్స్ అందజేసిన పూర్వ విద్యార్థులు

జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, జూలై 20;



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 2009-2010 సంవత్సరం విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు టీచర్స్ టేబుల్స్ ని ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్కూల్లో విద్యార్థులకు సౌకర్యాలు నిమిత్తం ఏ అవసరం వచ్చినా పూర్వ విద్యార్థులు అండగా ఉంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషు రెడ్డి ఉపాధ్యాయులు తగిరస రఘుబాబు, నవీన్, సైదా ,జానీ భాష, మస్తాన్, అంకిరాజు, మహేష్, రమేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20:**



భీమారం మండలంలోని దాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి 2 సెంటర్ లో ప్రభుత్వం మంజూరు చేసిన బట్టలను దాంపూర్ సర్పంచ్ చెగొండ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించే విషయంలో జాప్యం ఉండకూడదని, వర్షాకాల సమయం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని దానికి తగిన చర్యలు తీసుకొని పరిశుభ్రత పాటించి ఆహారం తయారుచేసి అందించాలని అంగన్వాడీ టీచర్స్ కి వర్కర్స్ కి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ , వార్డ్ మెంబెర్స్ సెక్రటరీ గ్రామ యువత ప్రజలు పాల్గొన్నారు..

# రెవెన్యూ కార్యాలయం రోడ్డులో మట్టి మాఫియా జోరు

**●కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు ప్రజల్లో ఆందోళన**



**మొగల్తూరు జులై 20 జనసముద్రం**

మొగల్తూరు రెవెన్యూ కార్యాలయం రోడ్డులో అక్రమ మట్టిరవాణా రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ వాహనాల రాకపోకలతో రహదారి దెబ్బతింటోందని, దుమ్ము కారణంగా ప్రయాణికులు, సమీప నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి రవాణా కారణంగా ప్రభుత్వానికి ఆదాయం కూడా నష్టపోతోందని చెబుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, గనుల శాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టి మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. విలేజ్ రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేసిన స్పందన కరువు. ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది.

# గజమాలయాత్ర విజయానికి సహకరించినందుకు ధన్యవాదములు

**అప్పన్నపల్లి బాలాజీ దేవస్థానం చైర్మన్ మొల్లేటి చక్రపాణి**

**మొగల్తూరు జూలై 20 జనసముద్రం**



తూర్పుగోదావరి జిల్లా బాల బాలాజీ స్వామి కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని చేపట్టిన గజమాలయాత్ర విజవంతానికి కృషి చేసిన సంఘస్థులకు ఆలయ చైర్మన్ మొల్లేటి చక్రపాణి కృతజ్ఞతలు తెలి పారు. సోమవారం మొగల్తూరులో శెట్టిబలిజ సంఘస్థులను, నాయకులు కలుసుకుని ఆయన మాట్లాడారు. అప్పన్నపల్లి బాల బాలాజీ దేవస్థానం వ్యవస్థాపకులు రామస్వామికి కృతజ్ఞత తెలిపే కార్యక్రమంలో భాగంగా తొలిసారిగా గత నెలలో చేపట్టిన గజమాలయాత్రలో సంఘస్థులతో పాట్లు బాల బాలాజీ స్వామి భక్తులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. అప్పన్నపల్లి దేవస్థానంలో మరింత సదుపాయాలు మెరుగుపర్చేందుకు ఆలయ అనువంశికధర్మకర్తగా మరింత కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయన వెంట సంఘ నాయకులు పాలా రాంబాబు, కాంద్రేకుల రాము, కుడుపూడి శ్రీనివాస్, బొక్కా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 20:**

మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్, భీమారం రిజర్వ్ ఫారెస్ట్ నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్టు మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. రత్నాకర్ రావు తెలిపారు, ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. రత్నాకర్ రావు, మాట్లాడుతూ ఫారెస్ట్ సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్ను విచారించగా నా పేరు గోస్కుల జీవన్, నివాసం భీమారం అని, ట్రాక్టర్ యజమాని పేరు జరుపుల రాజ్ కుమార్ నాయక్ అని తెలిపాడని, అక్రమంగా రిజర్వ్ ఫారెస్ట్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించడం చట్టరీత్యా నేరమని, ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు

# అర్హత గల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా బూతు లెవల్ ఏజెంట్లు పనిచేయాలి

**జనసముద్రంన్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూలై 20**



సర్ కార్యక్రమంపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలి

పోలింగ్ బూత్ ఏజెంట్లకు సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట మండలంలోని సుద్దాల మంగళపల్లి పల్లిమక్త నాగారం కనగర్తి పల్లె నిజామాబాద్ గ్రామాలలో గల పోలింగ్ బూత్ ఏజెంట్లకు సభ్యులకు సోమవారం సర్ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు సమావేశంలో మండల సీనియర్ నాయకులు మండల సర్పంచులు కార్యకర్తలు బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వామనమూర్తి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథస్వామి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 20 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురం 'సంతానగోపాల శ్రీ జగన్నాథస్వామి' ఆలయంలో రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన సోమవారం స్వామి వారు భక్తులకు అత్యంత విశేషమైన ' శ్రీ వామనమూర్తి అలంకరణలో దర్శనమిచ్చి కనువిందు చేశారు. ఈ సందర్భంగా జగన్నాథస్వామి వారు, తన సోదర సోదరీమణులైన బలభద్ర, సుభద్రలతో కలిసి కొలువుదీరి భక్తులకు భక్తానుగ్రహాన్ని ప్రసాదించారు. స్వామి వారి ఈ అద్భుత అవతారాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తజనంతో, గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది.

# కారు బోల్తా, ఒకరు మృతి, ఇరువురికి గాయాలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి, జూలై 20;**

మాచర్ల రోడ్డు లోని వెల్దుర్తి మండలం మండాది బోటు దిగిన తర్వాత రచ్చమల్లపాడు అడ్డ రోడ్డు వద్ద కారు బోల్తా పడింది. ఈ ఘటనలో పుల్లమ్మ (70) సం.లు మృతి చెందగా, ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. తెలంగాణ ప్రాంతంలోని పెద్దవూర మండలం నుండి ఎర్రగొండపాలెం వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. వెంటనే అంబులెన్స్ కి ఫోన్ చేయగా 108 అంబులెన్స్ సంఘటన స్థలాన్ని చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రి కి తరలించటం జరిగింది.

# పెనగలూరు మండలం ఎమ్మార్వో సారూ..!! నాకు న్యాయం చేయండి అయ్యా..!!

**●వితంతువుని.. చిన్న బిడ్డల కల దానిని... "నాకు ప్రాణ హాని ఉంది".. నాకు న్యాయం చేయండి అయ్యా..!!**

**●14 సం,,నుండి ఇబ్బంది పడుతున్నాను అంటూ రిపోర్టర్ల వద్ద కుమిలి కుమిలి ఏడుస్తూ వాపోయిన మహిళ..!!**

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 20 జనసముద్రం న్యూస్**



తిరుపతి జిల్లా పెనగలూరు మండలం కొండూరు పంచాయతీ వెలగచర్ల గ్రామం బ్రాహ్మణి వీధిలో కాపురం ఉంటున్న సుబ్బి గారి మన్నెమ్మ లేటు ఎస్ వెంకటరమణ వీరికి ఇద్దరి పిల్లలు.. గ్రామకంతానికి సంబంధించిన ఇంటి జాగాలు మరియు ఇల్లు కంబైన్డ్ స్లాబ్ ఉన్నందువల్ల వీరి మరిది వేరే వాళ్లకు ఇంటిని అమ్మడం వల్ల తరచూ వారికి, మణెమ్మకు గొడవలు జరగడం మణెమ్మ వితంతువు కావడం వల్ల మణెమ్మపై దౌర్జన్యం చేస్తూ నోటితో చెప్పలేని బూతులు మాట్లాడుతూ నానా హింసకు గురి చేస్తున్నారని ప్రతి చిన్న విషయాన్ని కూడా నాకు ఇబ్బంది కలిగిస్తున్నారని.. అంతేకాక నా కొడుక్కి నా కూతురికి, నాకు ప్రాణహాని ఉంది.. అంటూ విలేకరులు సమక్షంలో చెప్పడం జరిగినది ..

2017 వరకు ఇంటి పన్నులు కడుతూ ఉన్నాను 2018 నుంచి ఇప్పుడు వరకు మా ఇంటి కి ఇంటి పన్నులు కూడా రానివ్వకుండా చేశారంటూ చెప్పుకొచ్చారు.. దయచేసి పంచాయతీ సెక్రెటరీ మరియు ఎం పి డి ఓ, ఎమ్మార్వో.. వచ్చి పరిశీలించి నాకు న్యాయం చేయవలసిందిగా రిపోర్టర్ల సమక్షంలో నేను మీకు చెప్పుకుంటున్నాను.. దయచేసి మీ ద్వారానైనా నాకు అధికారులు ద్వారా న్యాయం జరుగుతుందని కోరుకుంటున్నాను. అంటూ తన బాధని మీడియా ముఖంగా విన్నవించుకోవడం జరిగినది..

# పారిశుద్ధ్య కార్మికులకు గ్లోవ్స్ సబ్బులు కొబ్బరి నూనెలు ఇతర సామాన్లు పంపిణీ

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 20**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక సర్పంచ్ అందె సుభాష్ గ్లోవ్స్ సబ్బులు కొబ్బరి నూనెలు ఇతర సామాన్లు పంపిణీ చేశారు, గ్రామాన్ని పరిశుభ్రంగా గ్రామంలో చెత్తాచెదారము లేకుండా అపరిశుభ్రంగా లేకుండా చేయడంలో ముందు వరుసలో ఉంచడంలో కీలక భూమిక పోషిస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులు వారి యొక్క ఆరోగ్యం పట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం సంపూర్ణ మద్దతు సహకారము అందిస్తామన్నారు,

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ వార్డు సభ్యులు పంచాయతీ సెక్రెటరీ కరోబార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మార్పు విజయ జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రైమరీ స్కూలుకువాటర్ ప్లంట్ వితరణ

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 20**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లో సోమవారం ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కు కిర్తి శేషులు మార్పు విజయ జ్ఞాపకార్థం ఆమె భర్త మాజీ ఎంపీపీ మార్పు రాజిరెడ్డి వారి కుటుంబ సభ్యులు వాటర్ ప్లంట్ ని స్కూల్ కు బహూకరించి పలువురికి ఆదర్శంగా నిలిచారు, అట్టి వాటర్ ప్లాంట్ ను సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో ఎం ఇ ఓ గాలిపల్లి కృష్ణ హరి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వార్డ్ మెంబెర్స్ మంగ చల్ల పద్మ రెడ్డి కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు

# పోలంపల్లి గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 20:**




భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం రోజున పోలంపల్లి సర్పంచ్ దర్శనాల ప్రమీల-రమేష్, ఉప సర్పంచ్ కామెరా నరేందర్, ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, 2026-2027, జి.పి.డి.పి ప్రణాళిక పై చర్చించడం జరిగిందని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు

# కలెక్టర్ కు ప్రజావానిలో, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ పైన పిర్యాదు

**●నిద్రలో ఉన్న జగిత్యాల మున్సిపాలిటీ**

**●అక్రమ కట్టడాల పైన 5 రోజులు గడిచిన చర్యలు తీసుకొని మున్సిపల్ సిబ్బంది**

**జగిత్యాల జన సముద్రం- జూలై 20**



Citizen Copy

GOVERNMENT OF TELANGANA


Jagitial District Prajavani Acknowledgment

| | | | |
|---|---|---|---|
| Grievance ID: | DJGTL20072600060 | Grievance Date: | 20-JUL-2026 |
| Citizen Name: | Pantha Laxmi narayana | Mobile No.: | [illegible] |
| Gist of Grievance: | మున్సిపల్ కమిషనర్ గారి పై చర్యల రోడ్డు అక్రమన హౌసింగ్ బోర్డు కాలనీ లో జరిగిన దాని గురించి పట్టించుకోకపోవడం | | |

Your Grievance has been forwarded to the **Jagitial Municipality - Jagitial** for resolution. Kindly note the Grievance ID for further reference.

This is a system-generated receipt. No signature required

జగిత్యాల 12 వ వార్డులో, గత 30 సంవత్సరాల క్రితం, భవిష్యత్తు తరాలను ముందుగా అలోచించి, హౌసింగ్ బోర్డులా 60 ఫీట్ల రోడ్లు నిర్మించితే, మున్సిపల్ వారు,ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా పర్మిషన్ ఇచ్చి, 60 ఫీట్ల రోడ్డు పైన అక్రమ నిర్మాణాలు చేపట్టి, రోడ్డు పై పిల్లర్లు వేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడము లేదు, సెట్ బ్యాక్ లేకుండా,రోడ్లపైన నిర్మాణాలు చేసిన విషయములో తేది 15.07.2026 రోజున జగిత్యాల మున్సిపల్ కమిషనర్ ను పంతం లక్ష్మినారాయణ,కలిసి, అక్రమ



నిర్మాణంల గురించి దరఖస్తు ఇచ్చినా, నేటి వరకు ఎలాంటి చర్యలు, తీసుకొనందున, ఈరోజు ప్రజావానిలో జిల్లా కలెక్టరేకు, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ పై చర్యలు తీసుకొని, భవిష్యత్ తరాలకు, అలోచించి, హౌసింగ్ బోర్డు నిర్మించిన 60 ఫీట్ల రోడ్లు అక్రమనకు గురికాకుండా, చూడాలాని, ఇప్పటికైనా సెట్ బ్యాక్, పెట్టాలని, రోడ్డుపైన నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ఆపాలని, ప్రజావానిలో 12 వ వార్డ్ కు చెందిన,సీనియర్ సీటిజెన్ పంతం లక్ష్మినారాయణ, మున్సిపల్ కమీషనర్ పైన కలెక్టరేకు ధరఖాస్తు ఇచ్చినారు. దీనిపైన ప్రజలలో జగిత్యాల మున్సిపల్ పైన విభిన్న రకాలుగా మాట్లాడు కొనుచున్నారు

# ‘ఫౌజీ’.. ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడిగా ప్రభాస్!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం ‘ఫౌజీ’ . ఇందులో ప్రభాస్.. ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడిగా కనిపించనున్నారని సమాచారం. నేతాజీ సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలో భారత స్వాతంత్ర్యం కోసం ఆయన చేసే పోరాటమే ఈ సినిమా ప్రధాన కథాంశమని తెలుస్తోంది. ఇందులో ప్రభాస్ ముందుగా బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా పనిచేసి, ఆ తర్వాత సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలోని ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరుతారట.ఇది నేతాజీ బయోపిక్ కాకుండా, భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సైనికుల కథను చూపించే చిత్రంగా ఉండనున్నట్లు టాక్. ఈ మూవీలో ప్రభాస్ పాత్ర ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తితో నిండి ఉంటుందని సమాచారం. అయితే దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. డిసెంబరు 3న ‘ఫౌజీ’ విడుదల కానున్నట్లు తెలుపుతూ చిత్రబృందం కొత్త పోస్టర్‌ను పంచుకుంది. మునుపెన్నడూ చూడని లుక్‌లో ప్రభాస్ కనిపించడంతో ప్రేక్షకుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటి ఇమాన్వి మెరవనున్నారు. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు.ప్రస్తుతం, ప్రభాస్ పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన తదుపరి సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ‘స్పిరిట్’లో కనిపించనున్నారు. ఇందులో కథానాయికగా త్రిప్తి దిమ్రీ నటిస్తున్నారు. ఆ తర్వాత ‘సలార్: పార్ట్ 2’, ‘కల్కి 2898 ఏడీ: పార్ట్ 2’ సీక్వెల్స్ షూటింగ్స్‌లోనూ ప్రభాస్ పాల్గొననున్నారు.

## మీ సినిమాలో నటించడానికి సిద్ధం..: రాజమౌళికి పీవీ సింధు రిప్లై




జపాన్ ఓపెన్ టైటిల్ విజేతగా నిలిచి భారత స్టార్ షట్లర్ పీవీ సింధు సరికొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ తెలుగు తేజంపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో అగ్ర దర్శకుడు రాజమౌళి పోస్ట్‌కు సింధు ఇచ్చిన రిప్లై అందరినీ ఆకర్షిస్తూనే నెట్టింట ఆసక్తికర చర్చకు దారి తీసింది.సింధును అభినందిస్తూ రాజమౌళి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. “జపాన్ ఓపెన్ గెలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించావు. మంచి కమ్ బ్యాక్ ఇచ్చావు. కంగ్రాట్స్ సింధు. నిన్ను చూసి దేశం గర్విస్తోంది” అని శుభాకాంక్షలు తెలిపారు. దీనికి స్పందించిన ఆమె.. “ధన్యవాదాలు రాజమౌళి సర్. మీ వారణాసి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఒకవేళ మీరు తెరకెక్కించే ఏ సినిమాలో అయినా బ్యాడ్మింటన్ ప్లేయర్ పాత్ర ఉంటే.. మీ పరిచయ నటిగా మారడానికి నేను ఎంతో సంతోషిస్తాను” అంటూ నవ్వుతున్న ఎమోజీలను పంచుకున్నారు.ప్రస్తుతం సింధు రిప్లై నెట్టింట వైరల్ అవుతుండగా.. త్వరలోనే సినిమాల్లోకి రానుందా అనే చర్చ మొదలైంది. రాజమౌళికి క్రీడాకారుల నుంచి ఈ తరహా రిక్వెస్ట్‌లు రావడం ఇదేం తొలిసారి కాదు. గతంలో ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కూడా జక్కన్నకు ఇలాంటి రిప్లై ఇచ్చారు. తెలుగు సినిమా పాటలకు తనదైన స్టైల్‌లో డ్యాన్స్ వేస్తూ పోస్ట్‌లు పెట్టే వార్నర్‌కు.. మన దర్శకధీరుడు ‘బాహుబలి’ కిరీటాన్ని కూడా పంపారు. ఇక ‘వారణాసి’ విషయానికొస్తే.. దీని షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. అక్టోబర్ నాటికి పూర్తి చేసి వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రిలీజ్ చేయనున్నారు



## పగ్లైట్’ దర్శకుడి చిత్రంలో జాన్వీ?

వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ కుర్రకారుని ఆకట్టుకునేలా తెరపై సందడి చేస్తోంది బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆమె ఖాతాలోకి మరో ప్రాజెక్టు చేరినట్లు తెలుస్తోంది. ‘పగ్లైట్’ ఫేమ్ దర్శకుడు ఉమేశ్ బిస్ట్ రూపొందించనున్న ఓ చిత్రంలో జాన్వీ నటించనున్నట్లు సమాచారం. ఈ సినిమాని ఏక్తా కపూర్, వినీత్ జైన్ సంయుక్తంగా నిర్మించనున్నారట. ఈ ప్రాజెక్టు ఈ ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో ఉమేశ్ బిస్ట్ దర్శకత్వంలో రూపొందిన ‘ది ట్రయల్’, ‘గ్యారా గ్యారా’ అనే సిరీస్‌లు ప్రేక్షకుల్ని అలరించాయి. ప్రస్తుతం జాన్వీ ‘లగ్ జా గలే’ అనే రొమాంటిక్ రివెంజ్ డ్రామాలో నటిస్తోంది. ఇటీవలే ‘పెద్ది’ చిత్రంలో అచ్చియమ్మ పాత్రతో సినీప్రియుల్ని ఆకట్టుకున్న జాన్వీ ఉమేశ్ దర్శకత్వంలో ఎలా కనిపించనుందో తెలుసుకోవాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి.




## ‘రామాయణ’ ఎవరు ఏ పాత్ర పోషిస్తున్నారంటే..

ఎన్ని సార్లు చదివినా, తెరపై ఎప్పుడు చూసినా నిత్య నూతనంగా అనిపించే ఇతిహాసగాథ ‘రామాయణం’. ఇప్పుడు సరికొత్త హంగులతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం ‘రామాయణ’ . రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ ఈ ఏడాది దీపావళి సందర్భంగా థియేటర్స్‌లో సందడి చేయనుంది. ఇటీవల ‘ప్రథమ్ సంకల్ప్’ పేరుతో ప్రచార చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ ట్రైలర్ జులై 24న అందరికీ అందుబాటులోకి రానుంది.వాల్మీకి రాసిన ‘రామాయణం’లో ప్రతి పాత్రకు ప్రత్యేకస్థానం ఉంది. ప్రతి పాత్ర కథను ముందుకు నడిపించేదే. అంతటి గొప్ప రచనాశైలి ఆయనది. అందుకే తాజా చిత్రంలో ఎవరెవరు ఏ పాత్ర పోషిస్తున్నారనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన ప్రచార చిత్రంతో కొంత స్పష్టత వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. మరి ఎవరెవరు?ఏ పాత్రలో నటిస్తున్నారో చూసేయండి.రాముడిగా రణ్‌బీర్‌కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్న సంగతి ఇప్పటికే ప్రేక్షకులకు తెలుసు. లక్ష్మణుడిగా రవి దూబే, భరతుడిగా ఆదినాథ్ కొఠారే, శతృఘ్నుడిగా నితీశ్ శర్మ నటిస్తున్నారు. రామానంద్ సాగర్ ఆవిష్కరించిన ధారావాహికలో రాముడిగా కనువిందు చేసిన అరుణ్ గోవిల్ ఇప్పుడు దశరథుడిగా నటిస్తున్నారు. ఇక కౌసల్యగా ఇందిరా కృష్ణన్, కైకేయిగా లారాదత్త, సుమిత్రగా సోనల్ ఝా కనిపించనున్నారు. సీబా చద్దా.. మంథర పాత్ర పోషిస్తుండగా, శిశిర్ శర్మ వశిష్ఠ మహర్షిగా, అజింక్య దేవ్ విశ్వామిత్ర మహర్షిగా చేస్తున్నారు.

**రావణ రాజ్యంలో వీరు..**

లంకాధిపతి రావణాసురుడిగా యశ్ నటిస్తున్నారు. పార్ట్-1లో ఈ పాత్ర నిడివి కొద్దిసేపే అయినా ప్రభావవంతంగా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇక పార్ట్-2లో రామ, రావణ యుద్ధం తారస్థాయిలో ఉండనుంది. రావణుడి తల్లి కైకసిగా అలనాటి తార శోభన, భార్య మండోదరిగా కాజల్ అగర్వాల్, సోదరి శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, విభీషణుడిగా హరీశ్ ఉత్తమన్, కుంభకర్ణుడిగా ఫైసల్ మాలిక్ నటిస్తున్నారు. శూర్పణఖ భర్త విద్యుత్‌జిహ్వుడుగా వివేక్ ఒబెరాయ్ కనిపించనున్నారు.ఇక రామాయణంలో మరో కీలక పాత్ర హనుమగా సన్నీ దేవోల్ నటిస్తున్నారు. ఇంద్రుడిగా కునాల్ కపూర్, అగస్త్య మహామునిగా ముకేశ్ తివారి కనిపించనున్నారు. జటాయువు పాత్రకు బాలీవుడ్ స్టార్ అమితాబ్ వాయిస్ ఓవర్ ఇచ్చారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కానీ, అనుపమ్‌ఖేర్ వాయిస్ ఓవర్ ఇచ్చారు. మారీచుడిగా సౌరబ్ సచ్‌దేవ్, తాటకిగా కాంచన్ చేతన్ నటిస్తున్నారు



## నువ్వు ఎంత ఎదిగినా నా లిటిల్ స్టార్‌వే.. సితారకు మహేశ్ స్పెషల్ విషెస్

అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు తన కుమార్తె సితారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఆమెను ప్రేమతో ముద్దాడుతున్న ఫొటోను పంచుకుంటూ ఎంత ఎదిగినా సితార తన లిటిల్ స్టారేనంటూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు.“నువ్వు ఎంత పెద్దదానివైనా.. నాకు మాత్రం ఎప్పటికీ నా లిటిల్ స్టార్‌వే. 14వ పుట్టినరోజు శుభాకాంక్షలు సితార . ఈ ఏడాది నీకు అద్భుతంగా సాగాలని కోరుకుంటున్నాను. నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటాను’ అంటూ మహేశ్ పేర్కొన్నారు. ప్రస్తుతం మహేశ్ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులతో పాటు సినీ ప్రముఖులు కూడా సితారకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.నమ్రతా శిరోద్కర్ కూడా సితారకు శుభాకాంక్షలు చెబుతూ పోస్టు పెట్టారు. ‘మా జీవితాల్లో ఎంతో ఆనందం, ప్రేమను నింపిన నా అందాల కూతురికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నీ ఎదుగుదలను చూస్తుండటం నాకు దక్కిన అతి పెద్ద వరం. హ్యాపీ బర్త్ డే. ప్రేమతో..’ అని ఆమె పేర్కొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

## సర్వేపల్లి టీడీపీలోకి జోరుగా చేరికలు



నెల్లూరు, జులై 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

పొదలకూరు మండలం బిరదవోలు పంచాయతీ నుంచి 10 కుటుంబాలు, విరువూరుకు చెందిన 14 కుటుంబాలు టీడీపీలో చేరిక వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి టీడీపీ వైపు ఆకర్షితులవుతున్న ప్రతి ఒక్కరికీ ఆహ్వానిస్తున్నామన్న సోమిరెడ్డి టీడీపీలో చేరిన విరువూరుకు చెందిన కొల్లి లీలామోహన్ రెడ్డి, కొల్లి సాయికృష్ణారెడ్డి, గౌరవరపు శ్రీనివాసులు, బోడమల బ్రహ్మయ్య, కొప్పుల ప్రసాద్, యాకసిరి వెంకటేశ్వర్లు, ముత్యాల గణేష్, సత్యం, ఇండ్ల అంబులయ్య, యాకసిరి దయాకర్, కొప్పుల సురేష్, తాటిపర్తి పెద్ద వెంకయ్య బిరదవోలు పంచాయతీకి చెందిన చిడదల మస్తానయ్య, పెంచలయ్య, వెంకటరమణయ్య, వెంకటసుబ్బయ్య, పోలయ్య, ప్రసన్న, బడుగు వినోద్, కొత్తపల్లి రామస్వామి తదితరులు

## దస్తావేజు లేఖర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



నరసాపురం జులై 20 జనసముద్రం

నరసాపురం నియోజకవర్గానికి చెందిన దస్తావేజు లేఖర్ల సంఘం ప్రతినిధులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వినతిపత్రంలోని అంశాలను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ క్షుణ్ణంగా పరిశీలించి, దస్తావేజు లేఖర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా జి.ఓ నెం 396 అమలు వల్ల దస్తావేజు లేఖర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖ మంత్రులు మరియు ఉన్నతాధికారులతో చర్చించి, వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి ఎలాంటి భంగం కలగకుండా, వారి న్యాయమైన డిమాండ్లు, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ భరోసా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్ల సంఘం ప్రతినిధులు తమ సమస్యలను ఓర్పుగా ఆలకించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నెల్లూరులో ఘనంగా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్2026 కార్యక్రమం





నెల్లూరు, జులై 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

2026 పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్, ప్రశంసా పత్రం, రూ.20 వేల నగదు బహుమతులను ప్రదానం చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ, కలెక్టర్ హిమాన్షు శుక్ల, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, మేయర్ సుజాత తదితరులు

జిల్లాలో 224 మంది పదో తరగతి, 36 మంది ఇంటర్ పరీక్షల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సత్కారం

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## మాచర్ల రూరల్ సీఐ వేణును మర్యాదపూర్వకంగా కలిసిన వజ్రం, టీడీపీ నాయకులు



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జూలై 20;

ఇటీవల మాచర్ల రూరల్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన వేణును టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్ పలువురు టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.





## తిరుమల ఏడుకొండల స్వామి ని దర్శించుకొన్న మాచర్ల టిడిపి నేతలు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 20;

మాచర్ల పట్టణానికి చెందిన పలువురు టీడీపీ నేతలు సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం లో వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, కిలారి పవన్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి పంగులూరి పుల్లయ్య ఆర్థిక సాయం



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూలై 19;

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలోఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రెబ్బలపల్లి పెద్ద వెంకటయ్య కుటుంబానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి పుల్లయ్య రూ. 20,000 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం కారంపూడి లోని ఆర్ అండ్ బి బంగ్లాలో వారి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ.. మృతి చెందిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందంటూ భరోసా కల్పించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాదల సత్యనారాయణ, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బొల్లినేడి హరికృష్ణ, రాచకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కులపై వైసీపీ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 20

అల్లూరి జిల్లా పాడేరుగిరిజనుల హక్కులు, గిరిజన యువత ఉద్యోగాల అంశం రాజకీయ విమర్శలకు, చౌకబారు ఆరోపణలకు సంబంధించినది కాదు. ఇది వేలాది గిరిజన కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత సున్నితమైన అంశం. ఇలాంటి విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించడం, చరిత్రను వక్రీకరించడం ఏ రాజకీయ పార్టీకి తగదు.

నేడు కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి చరిత్ర తెలియకపోతే తెలుసుకోవాలి, తెలిసి కూడా వాస్తవాలను వక్రీకరిస్తే గిరిజన సమాజానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుంది.

గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రక్షణ కల్పించాలనే దృఢ సంకల్పంతో 1986 నవంబర్ 5న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ప్రభుత్వం G.O.Ms.No.275ను తీసుకొచ్చింది. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాల్లో ఇది ఒకటి.

అనంతరం అమలులో తలెత్తిన చట్టపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని, 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం G.O.Ms.No.. 3ను అమల్లోకి తీసుకువచ్చింది. షెడ్యూల్డ్ ఏరియాల్లో స్థానిక గిరిజనుల ఉద్యోగ హక్కులను మరింత బలోపేతం చేయడమే ఈ జీవో ప్రధాన ఉద్దేశ్యం.

అయితే ఈ జీవోపై న్యాయపరమైన వివాదాలు కొనసాగి, చివరకు 2020 ఏప్రిల్ 22న భారత సుప్రీంకోర్టు షెడ్యూల్డ్ ఏరియాల్లో 100 శాతం రిజర్వేషన్ రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ G.O.Ms.No.3 అమలును రద్దు చేసింది.

**ఇక్కడ ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన ప్రశ్న ఒక్కటే.**

2020లో సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత గత వైసీపీ పార్టీ రాష్ట్రంలో అధికారంలో కొనసాగింది.ఆ కాలంలో గిరిజన యువత ఉద్యోగ హక్కులను రక్షించేందుకు రాజ్యాంగబద్ధమైన ప్రత్యామ్నాయాన్ని రూపొందించడానికి ఎలాంటి స్పష్టమైన ఫలితాన్ని సాధించింది? కేంద్ర ప్రభుత్వంతో ఎన్ని దఫాలు చర్చలు జరిపింది? గిరిజనులకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి ఎలాంటి చట్టపరమైన చర్యలు చేపట్టింది? ఈ ప్రశ్నలకు నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలి.

ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రజలకు కనిపించే ఫలితాన్ని ఇవ్వలేకపోయిన వారు, నేడు అధికారాన్ని కోల్పోయిన తర్వాత గిరిజనుల పేరుతో తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేయడం రాజకీయ అవకాశవాదం తప్ప మరొకటి కాదు.

గిరిజనుల ఉద్యోగ హక్కుల కోసం చట్టపరమైన చర్యలు ప్రారంభించింది తెలుగుదేశం పార్టీ. G.O.Ms.No.275 తీసుకొచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమే. అనంతరం G.O.Ms.No.3 ద్వారా గిరిజనుల ఉద్యోగ రక్షణకు మరింత బలమైన విధానాన్ని తీసుకొచ్చింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే. ఈ చారిత్రక వాస్తవాలను ఎవరూ మార్చలేరు.

అయితే మా ఉద్దేశం కేవలం రాజకీయ విమర్శలు చేయడం మాత్రమే కాదు. గిరిజన యువత భవిష్యత్తునుకాపాడటం,గిరిజనులరాజ్యాంగబద్ధమైన హక్కులను పరిరక్షించడమే మా ప్రధాన బాధ్యత.

సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో గిరిజన యువతకు న్యాయం జరిగేలా రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం రావాల్సిన అవసరం ఉంది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ నిపుణులు, రాజ్యాంగ నిపుణులు, గిరిజన మేధావులు, గిరిజన పెద్దలు మరియు సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతున్నట్లు మాకు తెలిసింది.

ఈ ప్రక్రియను మేము హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము.

గిరిజన సమాజం తరఫున ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి మరింత బలంగా తీసుకెళ్తాము. గిరిజనపెద్దలు,గిరిజనమేధావులు,ప్రజాప్రతినిధులు, యువత అభిప్రాయాలను ప్రభుత్వానికి సమగ్రంగా తెలియజేసి, గిరిజనుల ఉద్యోగ హక్కులు, రాజ్యాంగబద్ధమైన రక్షణ ఏ విధంగానూ దెబ్బతినకుండా,సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా శాశ్వత చట్టపరమైన పరిష్కారం తీసుకురావాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తాము.

గిరిజనుల సంక్షేమం, ఉద్యోగ హక్కులు, రాజ్యాంగబద్ధమైన రక్షణ విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి సానుకూల నిర్ణయానికి మా సంపూర్ణ సహకారం ఉంటుంది. రాజకీయాలకు అతీతంగా గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

గిరిజనుల హక్కులను కాపాడటం మా బాధ్యత... గిరిజన యువత భవిష్యత్తును రక్షించడం మా కర్తవ్యం... అదే లక్ష్యంతో మేము ప్రభుత్వంతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేస్తూ గిరిజన సమాజానికి న్యాయం జరిగే వరకు మా ప్రయత్నాన్ని కొనసాగిస్తాము.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా





నెల్లూరు, జూలై 20: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లాతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ-ఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా

నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.

పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వచ్చేఅర్జీదారులపట్లఅధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.


ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని

జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

## పార్క్ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు-హెచ్చరించిన మంత్రి

- చిల్డ్రన్స్ పార్కుకు ఆధునిక హంగులు
- మూడు నెలల్లో స్కై డ్రైవ్, జిప్ లైన్, సైక్లింగ్ ట్రాక్: మంత్రి నారాయణ





నెల్లూరు, జులై 20, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు రూరల్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్కును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం పరిశీలించారు. పార్కు ఆధునీకరణకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చిన్నారుల కోసం ఆధునిక ఆట పరికరాలు, అడ్వెంచర్ యాక్టివిటీస్‌తో పాటు స్కై డ్రైవ్, జిప్ లైన్, సైక్లింగ్ ట్రాక్‌ను మూడు నెలల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మంత్రి కి టీడీపీ అధికారప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,నాయకులు, పార్కు అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గతంలో డంపింగ్ యార్డు స్థలంలో చిల్డ్రన్స్ పార్కును ఏర్పాటు చేశారని, ఇప్పుడు గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రి పార్కు తరహాలో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. పార్కు నిర్వహణను అసోసియేషన్‌కే అప్పగిస్తామని చెప్పారు. లేఅవుట్లలో పార్కులకు కేటాయించిన స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే పలు చోట్ల ప్రహరీ గోడలు నిర్మించామని, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నగరంలోని అన్ని పార్కులను దశలవారీగా ఆధునీకరిస్తామని చెప్పారు.

కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రూ.350 కోట్ల విలువైన కార్పొరేషన్ స్థలాలను కాపాడామని తెలిపారు. మంత్రి నారాయణ కృషితో చిల్డ్రన్స్ పార్కు ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చెందుతుందని, రాజధాని అభివృద్ధి పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ నెల్లూరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్ గణేశం బాలకృష్ణ, టీడీపీ నాయకులు పెంచల్ చౌదరి, డీవీఎస్ గిరి, పార్కు అసోసియేషన్ అధ్యక్షుడు కొట్టే రామ్మూర్తి, కార్యదర్శి పెద్ద పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,జూలై 21,2026

## కీసర రైతు సహకార సంఘంలో 104 యూరియా బస్తాలు అందుబాటులోఆన్‌లైన్ నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపు

కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,
జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :




మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర రైతు సహకార సంఘంలో రైతుల అవసరాల కోసం 104 యూరియా బస్తాలు అందుబాటులో ఉంచినట్లు రైతు విభాగం కీసర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి కృష్ణారెడ్డి తెలిపారు.
ప్రస్తుతం సాగు పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా నిల్వలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని, సంబంధిత నిబంధనల ప్రకారం యూరియాను పొందాలని సూచించారు.
రైతులు అనవసరంగా ప్రైవేట్ దుకాణాలపై ఆధారపడకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సహకార సంఘం ద్వారా ఎరువులు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యూరియా పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు తమ ఆధార్, భూ వివరాలు మరియు అవసరమైన పత్రాలతో సంఘాన్ని సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ





మల్కాజ్గిరి కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలో, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మల్కాజ్గిరి పార్లమెంట్ ఎస్ ఐ ఆర్ ఇన్చార్జి సుబ్రహ్మణ్యం,ఉప్పల్ నియోజకవర్గం ఎస్ ఐ ఆర్ ఇంచార్జి వరలక్ష్మి,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
**ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,**
ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా బి ఎల్ ఓ లు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.
అనంతరం సమావేశంలో పాల్గొన్న నాయకులతో కలిసి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించి, అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ విద్యార్థులకు విద్యతో పాటు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలి - జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు



జన సముద్రం ,జగిత్యాల జిల్లా, జూలై 20

జగిత్యాల జిల్లాలో సుమారు 150 నుండి 200 వరకు ఆంధ విద్యార్థులు ఉన్నారని జిల్లాలో ఆంధ విద్యార్థులకు త్వరలో పాఠశాలను ఏర్పాటు చెసి విద్యాతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించాలని జగిత్యాల జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బెక్కెం జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు చేశారు. అనంతరం జనార్ధన్ మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రుల బాధ నుండి ఆంధులకు దూర భారం తగ్గించి ఆంధ కళ్లతో ఉన్న వారు ఈ చీకటి ప్రపంచం నుండి కొత్త వెలుగుల ప్రపంచం చూడాలంటే పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించినప్పుడే వీరికి కొత్త ప్రపంచం చూపించిన మార్గదర్శకులం అవుతమని ప్రభుత్వం వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరలో పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జగిత్యాల పట్టణ అధ్యక్షుడు చింత సుధీర్ పట్టణ ఉపాధ్యక్షుడు కిరణ్ సింగ్ సారంగాపూర్ మండల పిఓసి సభ్యులు బెక్కం ప్రవీణ్ మహమ్మద్ ఆజి గుండ్ల రాజు తదితరులు ప్రజావాణిలో పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## పీవీ నరసింహారావు ఎక్సలెన్స్ అవార్డు2026తో కె.కే. సురేష్ బాబు సత్కారం

హనుమకొండ జూలై 19,(జనసముద్రం)




భారతరత్న, భారత మాజీ ప్రధాని డాక్టర్ పి.వి. నరసింహారావు 105వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్‌లో కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ, తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పీవీ నరసింహారావు ఎక్సలెన్స్ అవార్డ్స్2026 ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను సత్కరించారు.హనుమకొండ జిల్లా జంగమ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ కోకిలవాయి మఠం (కె.కే.) సురేష్ బాబు ఉత్తమ సామాజిక సేవలకు గాను పీవీ నరసింహారావుఎక్సలెన్స్అవార్డు2026అందుకున్నారు.
ఈ అవార్డును కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ చైర్మన్ ఎ. సురేందర్, అధ్యక్షురాలు ఎ. పుష్పలత చేతుల మీదుగా ప్రదానం చేశారు.అవార్డు అందుకున్న అనంతరం కె.కే. సురేష్ బాబు మాట్లాడుతూ, తన సామాజిక సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డుతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.తనపై విశ్వాసం ఉంచి ఈ గౌరవాన్ని అందించిన సంస్థ చైర్మన్ ఎ. సురేందర్, అధ్యక్షురాలు ఎ.పుష్పలతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
సామాజిక సేవలను మరింత బాధ్యతతో కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఎల్లారెడ్డిపేట లో టి యు డబ్ల్యూ జే హెచ్ బి 143 సభ్యత్వ నమోదు



జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 20




రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జే హెచ్ 143 ఎల్లారెడ్డిపేట మండల శాఖ లో జరిగిన ప్రత్యేక సమావేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం
నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి హాజరైన జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ విలేకరులకు అండగా టి యు డబ్ల్యూ జే హెచ్- 143 ఉంటుందని అన్నారు రాబోయే రోజుల్లో విలేకరులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన అక్రిడిటేషన్లు అందరికీ అందేలా చూస్తానని అన్నారు. నేడు సమాజంకు నాలుగో మూల స్తంభం మీడియా అని గుర్తు చేశారు. సమావేశానికి విచ్చేసిన జిల్లా ప్రతినిధులను ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులకు నూతన సభ్యత్వ నమోదు పత్రాలను అదేవిధంగా టియుడబ్ల్యూజే హెచ్- 143 కి సంబంధించిన డైరీలను పాత్రికేయులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఇరుకుల్లా ప్రవీణ్ కుమార్ క్రమశిక్షణ కమిటీ సభ్యులు రసూల్ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అలీ ఎల్లారెడ్డిపేట మండల టియు డబ్ల్యూ జే హెచ్-143 సభ్యులు పాల్గొన్నారు వారితో పాటు జిల్లా నాయకులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల సత్యనారాయణ, సభ్యులు ఒగ్గు బాలరాజు యాదవ్,పోతుల గాంధీ బాబు, ఏర్పుల నారాయణ, సుధామల్ల తిరుపతి, జనగామ రమేష్, రెడ్డిమల్ల నరసయ్య, పుల్లూరి సత్యం, పాల్గొన్నారు

## కోయ భాషను భావితరాలకు అందిద్దాం



జన సముద్రం న్యూస్ జూలై 20
భద్రాచలం:

భాష మానవుని ఆలోచనలు భావాలను ఇతరులకు స్పష్టంగా తెలియచేయడానికి మరియు సమాజంలో వ్యక్తుల మధ్య సంబంధాలను పెంపొందించడానికి భాష ఒక ప్రధాన సాధనం మాతృభాష వ్యక్తిగత ఉద్వేగాలను సంస్కృతిని కాపాడడంలో విజ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది కామ భాష సమాజంలో ఐక్యతను తెస్తుంది మనుషులందరినీ కలిపి ఉంచే వారధిగా పనిచేస్తుంది మన ఆచారాలు సాంప్రదాయాలు చరిత్ర భాషా ద్వారానే ఒక తరం నుండి మరొక మరో తరానికి బదిలీ అవుతాయి భాషలో ఆ జాతి జీవన విధానం సాంప్రదాయాలు జానపద సాహిత్యం విలువలు దాగి ఉంటాయి అలాంటి ఆదివాసి భాషలో కోయ బాషా ఒక ముఖ్యమైన భాష ఆదివాసుల మాతృభాష ఆయన కోయ భాషను పరిరక్షించాలని లక్ష్యంతో ప్రతి సంవత్సరం జూలై 21న కోయబాషా దినోత్సవందినోత్సవాన్నినిర్వహిస్తున్నా రు . ఈ దినోత్సవం ద్వారా కోయ భాష యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ భావితరాలకు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి కామ భారతదేశంలో రాజ్యాంగం గుర్తించిన భాషలు కేవలం 22 మాత్రమే ఉన్నాయి భారతదేశంలో ఒక వెయ్యి 300 కంటే ఎక్కువ భాషలు మరియు మాండలికలు వాడుకలో ఉన్నాయి వీటిలో వందల సంఖ్యలో ఆదివాసి మరియు ప్రాంతీయ భాషలకు సొంత లిబిలేదు ఈ భాషలు సాధారణంగా తెలుగు ఆంగ్లం ఒడియా రోమన్ బెంగాలీ దేవ నగర్ కి వంటి ఇతర లిపుళ్లను ఉపయోగిస్తాయి లేదా పూర్తిగా మౌఖిక సాంప్రదాయాలతోనే కొనసాగుతాయి ఫుల్ స్టాప్ కోయ బాషా కూడా సాంప్రదాయంగా సొంత లిపిలేనిభాషగా పరిగణించబడుతుంది పోయే భాషను రాయడానికి ప్రాంతీయ ప్రాంతాన్ని బట్టి తెలుగు దేవనగరం లేదా ఇతరులు ఉపయోగిస్తున్నారు లిపి లేకపోవడం వల్ల దీనిని మాతృభాషగా మాత్రమే మాట్లాడుకుంటున్నారు ఇది ప్రాచీన భాష అయినప్పటికీ సరైన ఆదరణ లేకపోవడం వలన అవస్థానా దశలోనే ఉంది కోయ బాష విశిష్టత.... కోయ భాష ద్రావిడ భాష కుటుంబానికి చెందిన ప్రాచీన ఆదివాసి భాష ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఒడిస్సా మధ్యప్రదేశ్ మహారాష్ట్రలలో నివసించే కోయ ఆదివాసులు ఈ భాషను మాట్లాడతారు కథలు సామెతలు, పురాణాలు సాంప్రదాయ విజ్ఞానం భాషకు సంబంధించిన మూలాలు సమృద్ధిగా ఉన్నాయి... కోయ భాష పరిరక్షణ.... కోయ భాషా పరిరక్షణ ఆదివాసి సమాజం యొక్క ఆత్మ సంస్కృతి చరిత్ర సాంప్రదాయాల ప్రతిబింబం ఒక భాష అంతరించిపోతే ఆ భాషతో పాటు ఒక సమాజం యొక్క జ్ఞానం జీవన విధానం జానపద సాహిత్యం ఆచారాలు కూడా కనువర్ణెపోతాయి అందువల్ల కాయ భాషను పరిరక్షించడం మన అందరి బాధ్యత. నేటి కాలంలో విద్య ఉపాధి పట్టణీకరణ ఇతర భాషల ప్రభావం వల్ల పోయే భాష మాట్లాడే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతుంది
చిన్నపిల్లలు తమ మాతృభాషకు దూరమవుతున్నారు ఈ పరిస్థితి భవిష్యత్తులో కోయవాసం అనగడుపు సమానులుగా మారే అవకాశం ఉంది. భాషా పరిరక్షణకు సవాళ్లు..... కోయ భాషలో ప్రమాణీకరించిన లిపి పాఠ్యపుస్తకాల కొరత.. కోయ భాష లిపి తెలిసిన శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత... బోధన అభ్యాసన సామాగ్రి తక్కువగా ఉండడం.. భాష వైవిధ్యాల కారణంగా ఒకే విధమైన పాఠ్యప్రణాళిక రూపొందించడం కష్టం.. ఆధునిక సాంకేతిక వనరులు కాయ భాషలో పరిమితంగా ఉండడం...
పరిష్కార మార్గాలు.కోయ భాషలో నాణ్యమైన పాఠ్యపుస్తకాల.. ఆదివాసి ప్రాంతాలలో పోయే భాష తెలిసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ... స్థానిక కోయ పెద్దల జానపద కళాకారులు భాషా నిపుణులు భాగస్వామ్యం.డిజిటల్ పాఠ్య వనరులు నిఘంటువులు... మాతృభాష ఆధారిత బహుభాషా విద్యను విస్తృతంగా అమలు చేయడం... జాతీయ విద్యా విధానం 2020 దృష్టి కోణం....... జాతీయ విద్యా విధానం 20 20 కనీసం ప్రాథమిక దశ వరకు పిల్లలకు మాతృభాష లేదా స్థానిక భాషలో బోధనఅందించాలని సూచించబడింది ఆదివాసి ప్రాంతాలలో ఇది బోధన నాణ్యతను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది... పరిశోధనకు అవకాశాలు..కోయ భాష బోధనలో ఎదురయ్యే సమస్యలు. కోయ భాష ఆధారిత బహుభాష విద్య ప్రభావం. కోయ భాష బోధనలో డిజిటల్ సాంకేతిక వినియోగం. కోయ జానపద సాహిత్యాన్ని విద్య బోధనలో వినియోగించే మార్గాలు. ఆదివాసి కాయల నివసిస్తున్న జిల్లాలలో కోయ బాషా బోధనపై క్షేత్రస్థాయి అధ్యాయనం.ప్రస్తుత పరిస్థితి..
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రిగా పనిచేసిన స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీద కేజీహెచ్ఎస్ నర్సింగపేట పాఠశాల నందు ఆదివాసి విద్యార్థుల కోసం మాతృభాషలో విద్యాబోధన జరగాలనే ఉద్దేశంతో కోయ భారతి పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. కోహ భాష బోధనకు ప్రత్యేకంగా కోయ భాష వచ్చిన వాలంటీర్లను భాష బోధనకు నియమించడం జరిగింది . కోయ భాష బోధన అవకాశాన్ని బోధన విద్యార్థుల చదువుతున్న పాఠశాలలో కొంతకాలం జరిగినప్పటికీ రాష్ట్ర విభజన తర్వాత పాలకులు నిర్లక్ష్యం వల్ల కోయ బాషా బోధన మరుగున పడింది దీనిని మరల పునరుద్ధరించి కావ్య భాష పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలి పరిశోధనకు
చేయూతనిచ్చి ప్రోత్సహించాలి.
అంతరించిపోతున్న భాషల కోవలో ఉన్న కోయ భాషను పరిరక్షించేందుకు కొంతమంది ఉత్సాహవంతులైన ఆదివాసి యువతీ యువకులకు ఈ భాషపై మక్కువతో కోయ భాషలో పెళ్లి పత్రికలు ముద్రించి కోయ బాషా నువ్వు అవగాహన పరుచుకునేందుకు కొన్ని ఉదాహరణగా మాత్రమే ఆదివాసి కాయ జాతికి చెందిన ప్రతి ఒక్కరు దీనిని ప్రయోజనంగా తీసుకొని మౌఖికంగా ఉన్న కోయ భాషను తాను మాట్లాడుతూ తమ పిల్లలకు వారసత్వంగా అందించాలి జాతి మనగరకు ఆదివాసీ కోయా జాతి అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి చదువుకున్న యువత మేధావులు భాషా పరిరక్షణ తమ వంతు కృషి చేయాలి కోయ భాష విలువైన ఆదివాసి భాష ఇది కేవలం ఒక సంభాషణ సాధనం కాదు అది ఆదివాసుల సంస్కృతి సాంప్రసాద్ సంస్కృతి చరిత్ర సాంప్రదాయాలు జానపద విజ్ఞానాన్ని భావి తరాలకు అందించడం ఇది ఆదివాసుల ఆత్మగౌరాన్ని ప్రతీక ఈ భాష కాపాడు కాపాడటం అంటే గొప్ప సంస్కృతిగా వారసత్వాన్ని సంరక్షించడం అందరి ఐక్యత పెంపొందిస్తూ అందరం కలిసి కోయాలిభాషను భావితలకు అందించి దానిని అభివృద్ధికి కృషి చేయాలి భాష బతికితే సంస్కృతి బతుకుతుంది సాంస్కృతి బతికితే జాతి బతుకుతుంది కాయ భాషను కాపాడడం మనందరి బాధ్యత...ఇట్లు
రాజ్యలక్ష్మి తెలుగు ఉపాధ్యాయురాలు

## ప్రభుత్వ బడుల రూపురేఖలు మారుస్తా,

- చదువుల రేసులో పేద బిడ్డలను విజేతలుగా నిలుపుతాం డాక్టర్ సింధుర నారాయణ
- బడి పిల్లల భవిష్యత్తుకు సరికొత్త
- బాటలుచదువులో నంబర్ వన్‌గా నిలిపేందుకే ఈ అడుగులు
- డాక్టర్ సింధుర నారాయణ బడిపిల్లలతో కలిసి సైకిల్ తొక్కిన మంత్రి నారాయణ కుమార్తె సింధుర
- డ్రాపౌట్లకు చెక్23 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా హీరో సైకిళ్లు





నెల్లూరు, జూలై 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.
నెల్లూరు విఆర్‌జెర్ పాఠశాల ప్రాంగణంలో సరికొత్త ఉత్సాహం నిండింది..మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పెద్ద కుమార్తె డాక్టర్ సింధుర నారాయణ, విద్యార్థులతో కలిసి కాసేపు ఓ చేయడమే కాకుండా... కార్పొరేషన్ పరిధిలోని 23 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం నారాయణ గ్రూప్ తరపున ఆరు కోట్ల రూపాయల సొంత నిధులతో ఏకంగా 10,000 హీరో బ్రాండ్ సైకిళ్లను పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సింధుర మాట్లాడుతూ... తొలి విడతగా వారం రోజుల్లోనే 7,000 సైకిళ్లను విద్యార్థులకు అందజేయబోతున్నామని, ఇటీవల కురిసిన వర్షాల కారణంగానే ఈ పంపిణీ కాస్త ఆలస్యమైందని తెలిపారు.మంత్రి నారాయణ తన చిన్నతనంలో విఆర్ హైస్కూల్లో చదువుకునేటప్పుడు మధ్యాహ్నం భోజనం కోసం నడుచుకుంటూ వెళ్లి ఎదుర్కొన్న రవాణా కష్టాలను గుర్తుచేసుకుని, నేటి తరంలో ముఖ్యంగా బాలికలు పాఠశాలల నుంచి మధ్యలోనే డ్రాపౌట్ కాకుండా సురక్షితంగా బడికి చేరుకోవాలనే విశాల ఆశయంతోనే ఈ సైకిళ్ల పంపిణీప్రణాళికనురూపొందించామనివివరించారు.. అంతేకాకుండా, నెల్లూరులోని మున్సిపల్ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఉపాధ్యాయులకు ప్రత్యేక వర్క్‌షాప్‌లు, బోధనా మెటీరియల్స్ అందిస్తూ మద్దతుగా నిలుస్తున్నామని, రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వ పాఠశాలలను సిబిఎస్ఇ తరహాలో కేజీ నుంచి 12వ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో నిర్వహించేలా అద్భుతంగా అప్‌గ్రేడ్ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్,నగరఅధ్యక్షుడుమామిడాలమధు,నాయకులుజహీర్,బాలాజీ,మొయినుద్దీన్,తిరుమలశనాయుడు,డాక్టర్‌పోకలరవి,దర్శిహరికృష్ణ, ఏడుకొండలు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## ఈనెల 30వ తేది న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,జూలై20**

అని జివియంసి కాంట్రాక్టు వర్కర్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు పి. వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గాజువాక జోన్ ఇంటింటా చెత్త స్వీకరణ క్లాప్ ఆటో డ్రైవర్స్ జనరల్ బాడీ సమావేశం జోనల్ ఆఫీస్ ప్రక్కన పార్కింగ్ యాడ్ వద్ద ఉదయం మస్టర్ పాయింట్లో జరిగింది. ముఖ్య అతిథి లుగా పి. వి. రెడ్డి ఎం. రాంబాబు, హాజరై మాట్లాడుతూ, 2021సం ఈ క్లాప్ ఆటో డ్రైవర్స్ జాయినింగ్ అయితే 2022సం,. నుండి సిఐటియు నాయకత్వంలో ఈఎస్ఐ, పీఎఫ్ కొంసం చేసిన పోరాటం ఫలితం దక్కింది అని అన్నారు. ప్రతి డ్రైవరు డేట్ అఫ్ బర్త్ సరి చూసుకోమన్నారు. మున్సిపల్ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే 975, 673 జీవోలను రద్దు చేయాలన్నారు. 12వ పి ఆర్ సి ప్రకటించాలని, క్లాప్ ఆటో డ్రైవర్స్, లోడర్స్, డైలీ వేజ్ కార్మికులకు, వెటర్నరీ కార్మికులకు తొమ్మిది మంది, యూజీడి కార్మికులకు, జీవో 36 ప్రకారంగా జీతాలు చెల్లించాలని , నీటి



సరఫరా కార్మికులకు కౌన్సిల్ తీర్మానం ప్రకారం స్కిల్డ్, సెమి-స్కిల్డ్ వేత్తనాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల కోసం చలో కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయాలి అన్నారు. గొలగాని అప్పారావు, నక్క నాగరాజు, ఓమ్మి సురేష్, అనిల్ , సురేష్, ఉమామహేశ్వరరావు, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న విద్యార్థి తల్లికి 25000 వేలు అందజేసిన ప్రధానోపాధ్యాయురాలు బాలనాగమ్మ




**నెల్లూరు, జులై 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గొట్టిముక్కల శ్రీను అనే విద్యార్థి తల్లి ప్రమాదవశాత్తు జూన్ 24వ తేదీ మనుబోలు జాతీయ రహదారిపై ఆటో యాక్సిడెంట్ అవ్వటంతో ఒక చేయి తెగిపోయింది. మరో చేతికి రెండు వేళ్ళు తెగిపోవడంతో నెల్లూరులోని చికిత్స పొందుతున్న విద్యార్థి తల్లికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి 25000 వేలు సేకరించి వైద్య ఖర్చులకు నిమిత్తం గొట్టిముక్కల. లక్ష్మికి అందించడం జరిగింది.

ప్రధాన ఉపాధ్యాయురాలు బాలనాగమ్మ మాట్లాడుతూ మా స్కూల్ అసెంబ్లీలో చెప్పిన వెంటనే ఉపాధ్యాయులు, విద్యార్థులు వెంటనే స్పందించి వారికి తగినంత నగదు ను ఇవ్వడం జరిగింది. ఆమె త్వరగా కోలుకోవాలని తెలిపారు.

## పేద విద్యార్థి కి ప్రగతి సేవా సంస్థ ఆర్థిక సహాయం.

**నెల్లూరు, జులై 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రగతి సేవా సంస్థ-గూడూరు ఆధ్వర్యంలో వాకాడు మండలపరిదిలోని జంద్రపేట గ్రామం లో నిరుపేద కుటుంబంలో జన్మించిన పనబాక. శ్రీనాథ్ ఈ విద్యార్థి ఇంటర్ నందు 615 మార్కులు సాధించి

ఎన్.బి.కె.అర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, విద్యానగర్ నందు బీటెక్ లో చేరి కడు పేదరికం వలన ఇంట్లో పరిస్థితులు బాగోలేక కాలేజీకి వెళ్లేందుకు కావలసిన కనీస అవసరాలు అయిన బట్టలు,షూస్, బ్యాగ్, బుక్స్ మరియు వ్యాన్ ఫీజు మొదలగు వానికి ఇబ్బందులు పడుతున్నారని మన దృష్టికి వచ్చిన వెంటనే మన సంస్థ స్పందించి మొదటి ,రెండవ సంవత్సర బిటెక్ పూర్తి చేయడానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించామని .. బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ ఆఫీస్ నందు మూడవ సంవత్సరం పూర్తి చేయడానికి కావలసిన ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగిందన్నారు .

ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ అన్ని వర్గాల పేదలకు అన్ని రకాల సహాయం చేయడంతో పాటుగా విద్య వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగడం అభినందనీయమని అందుకు ప్రధాన కారణం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు గడివేటి




చంద్రశేఖర్ సామర్థ్యం దృఢ సంకల్పం కారణమని కొనియాడారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదరికం వల్ల ఏ ఒక్కరి చదువు ఆగకూడదు అన్న ఉద్దేశంతో ప్రగతి సేవా సంస్థ ఈ విద్యార్థికి సహాయం చేయడం జరుగుతుందని ఈ విద్యార్థి కూడా చక్కగా చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించి సమాజానికి తోడ్పడేలా తయారవ్వాలని ప్రగతి సేవా సంస్థ ఆశిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు కాటూరి శ్రీనివాసులు వాచి షాప్ రాము కుమార్ నాయుడు కృష్ణారెడ్డి సోనారి సిల్వర్ ప్యాలెస్ అధినేత మల్లీ మాములూరు వెంకట్రావు నాగేంద్ర జలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 2.10 కోట్లతో కొయ్యూరుకాకరపాడు రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం




**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 20**

అల్లూరి జిల్లా పాడేరు కొయ్యూరు మండల ప్రజల ఎన్నో ఏళ్ల చిరకాల ఆకాంక్ష కొయ్యూరు నుండి కాకరపాడు గ్రామం వరకు 5 కిలోమీటర్ల మేర రూ.2 కోట్లు 10 లక్షల వ్యయంతో చేపడుతున్న మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ (ఎమ్. డి. అర్.) అభివృద్ధి పనులకు ఈ రోజు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ శ్రీ ఎం.వి.వి. ప్రసాద్ శు భారంభం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు శ్రీ కాకూరి చంద్రరావు మండల ఎంపీపీ శ్రీ బడుగు రమేష్ , కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ ఎం.వి.వి. ప్రసాద్ గారు మాట్లాడుతూ, కొయ్యూరు నుండి కాకరపాడు గ్రామానికి ప్రయాణించే ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకున్న రహదారి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర వైద్య సేవలు పొందే రోగులు ప్రతిరోజూ ఈ రహదారిపైనే ప్రయాణించాల్సి వచ్చేదని, అయినప్పటికీ గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం ప్రజల విజ్ఞప్తులను పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగానే రూ.2.10 కోట్ల నిధులను మంజూరు చేసి ఈ రహదారి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ రహదారి పూర్తయితే కొయ్యూరు మండల ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి రావడంతో పాటు గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, స్థానిక అభివృద్ధికి కూడా ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు కూటమి ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

## కీసర సర్కిల్ - 1డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన కీసర మండల సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్




**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

కీసర డివిజన్-1 పరిధిలోని పారిశుద్ధ కార్మికులు, విద్యార్థులు, మహిళలు, పేద కుటుంబాల అభివృద్ధి కోసం ముఖ్యమైన వినతి పత్రాలను మేడ్చల్ మల్కాజిగిరిజిల్లాకలెక్టర్‌కుసమర్పించిన కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ తెలిపారు.

ఈ సందర్భంగా, కీసర డివిజన్-1 పరిధిలోని కీసర, అంకిరెడ్డిపల్లి, యాద్గార్పల్లి, చీర్యాల, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాల్లో పనిచేస్తున్న 90 మందికి పైగా పారిశుద్ధ కార్మికులకు పిఎఫ్ (ప్రొవిడెంట్ ఫండ్), ఈఎస్ఐ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్) గత రెండు సంవత్సరాలుగా వారి జీతంలో కట్ అవుతున్న వారికి అవగాహన లేదని, వారికి వారానికి కనీసం ఒక రోజు సెలవు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికులకు వ్యక్తిగత రక్షణ ఉపకరణాలు (గ్లౌజులు, మాస్కులు) అందించాలని, వారికి పిఎఫ్/ఈఎస్ఐ అవగాహన శిబిరం నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్, కీసర సర్కిల్-1 గారికి వినతిపత్రంసమర్పించినట్లు తెలిపారు.

**ముఖ్యమైన వినతులు:**

పారిశుద్ధ కార్మికులకు పిఎఫ్/ఈ ఎస్ఐ అవగాహన శిబిరం - 90+ మంది కార్మికులకు ఐడి నంబర్లు, క్లెయిమ్ ప్రక్రియలు,ఆస్పత్రిసేవలవినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు.

వారానికి ఒక రోజు సెలవు - తెలంగాణ కోడ్ ఆన్ వేజెస్ రూల్స్, 2021 ప్రకారం పారిశుద్ధ కార్మికులకు వారానికి కనీసం ఒక రోజు విశ్రాంతి దినం కల్పించాలని విజ్ఞప్తి.

అంగన్‌వాడి-3 కేంద్రానికి ప్రహరి గోడ - కీసర అంగన్‌వాడి-3 కేంద్రంలో చిన్నారులు, గర్భిణీ స్త్రీల భద్రత కోసం ప్రహరి గోడ నిర్మాణం చేపట్టాలని కోరారు. పాములు, పందులు వంటి వన్యప్రాణులు రాత్రి సమయంలో వస్తున్నాయని, పిల్లలు రోడ్డు వైపు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రామాల్లో జిమ్ కేంద్రాల ఏర్పాటు - కీసర, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సంపల్లి,తిమ్మాయిపల్లి, యాద్గారిపల్లి గ్రామాల్లో మహిళలు, పురుషులు, యువత కోసం ప్రత్యేక జిమ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.

గ్రంథాలయం నిర్మాణం వేగవంతం - కీసర గ్రామంలో 5 సంవత్సరాల క్రితం ప్రారంభమైన గ్రంథాలయం నిర్మాణ పనులు మందగించాయని, త్వరగా పూర్తి చేసి విద్యార్థులు, నిరుద్యోగులకు మహిళలకి అందుబాటులోకి తేవాలని కోరారు.

రేషన్ దుకాణాల పెంపు - కొత్త రేషన్ కార్డులు జారీ కావడంతో రేషన్ దుకాణాల్లో భారీగా వేచి ఉండాల్సి వస్తుందని, కీసర మరియు ఇతర గ్రామాల్లో కొత్త రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి. రేషన్ ద్వారా వంట నూనె, కందిపప్పు, చక్కెర, గోధుమపిండి, ఉప్పు, కారంపొడి, పసుపు వంటి వస్తువులు కూడా అందించాలని కోరారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మినీ ఫంక్షన్ హాల్‌గా మార్పు - కీసర గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలాన్ని మినీ ఫంక్షన్ హాల్‌గా అభివృద్ధి చేసి, పేద ఎస్సీ మరియుఇతరనిరుపేద కుటుంబాలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి.

శ్మశానవాటికలో ప్రాథమిక సౌకర్యాలు - కీసర గ్రామంలోని ఎస్సీ మాదిగ శ్మశాన వాటికలో స్నానగదులు, పచ్చదనం, లైటింగ్, వెయిటింగ్ షెడ్ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. మహిళలు బహిరంగంగా స్నానం చేయాల్సి వస్తుందని, ఇది సామాజిక గౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## సిపిఐ పార్టీ నిర్మాణంకు విశేష కృషి చేసిన లక్ష్మన్న కు ఘన నివాళులు

**-ఆయన ఆశయ సాధనకు కోసం కృషిచేద్దాం.**
**-సిపిఐ పార్టీ కోసం చేరవేసిన సేవలు మరువలేనివి.**
**-ఘనంగా రెండవ వర్ధంతి వేడుకలు.**



**కుందుర్పి జూలై,20, జనసముద్రం న్యూస్ :**

భారత కమ్యూనిస్టు పార్టీ , సిపిఐ, సీనియర్ కామ్రేడ్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు ,పి. లక్ష్మన్న రెండవ వర్ధంతి కార్యక్రమం సమావేశం ఆదివారం ఘనంగా స్థానిక మంజుళ రాధాక్రిష్ణ గ్యాస్ గోడన్ ప్రక్కన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆ పార్టీ కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కామ్రేడ్ లక్ష్మన్న జోహార్, అమర్ రహే, అంటు సిపిఐ వర్ధిల్లాలి" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

తొలత సీనియర్ నాయకుడు కామ్రేడ్ హరిదాసులు ఆ పార్టీ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.దివంగత కామ్రేడ్ ,పావగొండ , లక్ష్మన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలనికార్యకర్తలునాయకులుకు పిలుపునిచ్చారు. సమాజంలో ఇతరులు ఇబ్బందులు పడుతున్నారని కానీ , పార్టీ కోసము కానీ సహాయం కోసం ఆయన్ని ఆశ్రయించిన వారికి ఎంతోమందికి అర్థిక సహాయ సహకారాలును అందించిన మానవ దృక్పథం కల వ్యక్తి పెద్దయాన లక్ష్మన్నకే దక్కుతుందిని చెప్పారు.

భారత కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలను మరువలేనివి అని కొనియాడారు.

పార్టీ నిర్మాణంలోను అనుబంధ సంస్థలును , రాష్ట్ర ఉపాద్యాయ సంఘం పురోభివృద్ధి కోసం ఆయన చేసిన పాత్రను సభికులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. యువజన సంఘం,మహిళాసంఘం,ప్రజానాట్యమండలి,యస్, టి,యు, టీచర్స్ యూనియన్ లను కుందుర్పి మండలంలోను కళ్యాణదుర్గం తాలూకా వ్యాప్తంగా బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు.

అనంతరం ఆయన సమాధి స్తూపం వద్ద 5 నిమిషాలు మౌనం వహించి ఈ వర్ధంతి కార్యక్రమాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో కామ్రేడ్ వై. గోపాల్, బి.కె. గోపాల్, శివలింగప్ప, రామదాసు, పట్టణ కార్యదర్శి ,మధు, శ్యాముల్, అనిల్, రాధాకృష్ణ, డాక్టర్, అరుణ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు.

**- అపజయాన్ని విజయానికి పునాదిగా మలుచుకోవాలి**
**- రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**
**- ప్రతిభావంతులైన విద్యార్థులకు "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్2026" అవార్డులు ప్రదానం చేసిన మంత్రి, కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు, జూలై 20: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

జీవితంలో ఏ లక్ష్యాన్నైనా సాధించాలంటే కష్టపడటమే ఏకైక మార్గమని, అపజయాన్ని చూసి నిరాశ చెందకుండా దానిని విజయానికి పునాదిగా మలుచుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ విద్యార్థులకు సూచించారు.

సోమవారం ఉదయం విద్యాశాఖ ఆధ్వర్యంలో నెల్లూరులోని శ్రీ కస్తూర్బా కళాక్షేత్రంలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డ్స్2026 కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించి ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ చిన్నప్పుడు ఆటలపై మక్కువతో చదువుపై శ్రద్ధ పెట్టకపోవడంతో తాను పదో తరగతిలో ఒకసారి విఫలమైనట్లు మంత్రి గుర్తు చేసుకున్నారు. అయితే ఆ అపజయాన్ని సవాల్‌గా తీసుకుని రోజుకు 1516 గంటలు కష్టపడి చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించానని చెప్పారు. అనంతరం వీఆర్ కళాశాలలో డిగ్రీ, ఎస్వీ యూనివర్సిటీలో ఎంఎస్సీ పూర్తి చేసి రెండింటిలోనూ కాలేజ్ టాపర్‌గా నిలిచానన్నారు.

నెలకు రూ.120 జీతంతో పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా ప్రారంభమైన తన ప్రయాణం, నేడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు విద్యను అందించే సంస్థలను నిర్మించే స్థాయికి చేరిందన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు అమలవుతున్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం ప్రతిభ ఉంటే సరిపోదని, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే అంకితభావం కమిట్‌మెంట్ క్రమశిక్షణ అత్యంత అవసరమన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్య విద్యార్థుల జీవితంలో కీలకమైన మైలురాళ్లని, వారి విజయాల వెనుక తల్లిదండ్రులు, ముఖ్యంగా తల్లులు పడే కష్టం ఎంతో గొప్పదని కొనియాడారు. తాను కూడా 23 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ టాపర్‌గా ఇలాంటి వేదికపైనే నిలబడ్డానని, నేడు అదే వేదికపై విద్యార్థులను అభినందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాతే అసలైన జీవిత ప్రయాణం ప్రారంభమవుతుందని, ఇకపై ప్రతి నిర్ణయాన్ని బాధ్యతగా తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.

చదువుకునే సమయంలో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా డిస్ట్రాక్షన్లకు దూరంగా ఉండాలని, ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా సమయం కేటాయించి చదివే క్రమశిక్షణ కలిగిన విద్యార్థులే గొప్ప విజయాలు సాధిస్తారని చెప్పారు.

మన ప్రాంతంలో ప్రతిభకు కొదవ లేదని, క్రమశిక్షణతో కూడిన కృషి ఉంటే ఎవరైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు.

ప్రభుత్వం విద్యా రంగంలో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందిస్తూ విద్యా ప్రమాణాలను పెంచుతోందని తెలిపారు. విద్యార్థులు ఐఐటీ, ఎంబీబీఎస్ వంటి తమ లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో నక్షత్రాల్లా వెలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మార్చి2026 పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్, ప్రశంసా పత్రం, రూ.20 వేల నగదు బహుమతి అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 224 మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ దేవరకొండ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో ఏదైనా సాధించవచ్చని, విద్యార్థులందరూ ఇదే సూత్రాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ బస్టాండ్ చినుకు పడితే చిన్న చేరువే




**నెల్లూరు, జులై 20, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
నాయుడుపేట పట్టణంలో ప్రధాన కూడలి ఆర్టీసీ బస్టాండ్ గా ఎందరో ప్రయాణికులతో రద్దీగా ఉన్న నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ చినుకు పడితే చిన్న చెరువుగా మారుతుంది. గత రాత్రి కురిసిన వర్షానికి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం చిన్న చెరువును తలపిస్తోంది. తిరుపతి, చెన్నై, నెల్లూరు వైపు వెళ్లే ప్రతి బస్సుకు ఈ బస్టాండ్ స్టాపింగ్ కేంద్రంగా ఉంది. రోజువారి ఎన్నో నగరాలు, పట్టణాలతో పాటు, పల్లెలకు ప్రజలు ప్రయాణిస్తూ నిత్యం రద్దీగా ఉంటుంది. బస్సు ఆగిన నీటిలో దిగి ప్రయాణికులు పోవాల్సిన పరిస్థితి నెలకొంది. చుట్టూ నివాస ప్రాంతాల నుండి నీరు కూడా బస్టాండ్ ఆవరణంలోకే ప్రవహించడంతో, డ్రైనేజీ కాలువకి వెళ్లక నిలిచిపోతుంది. సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న సంబంధిత డిపో మేనేజర్ ప్రజలకు సౌకర్యవంతమైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయలేకపోతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం వ్యాపార సముదాయాల నుండి ఆదాయ వనరులు రాబడుతున్నారే కానీ ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదు.
రాబోవు వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటే పూర్తిస్థాయిలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం చెరువుగా మారి, బస్సుల రాకపోకలు కూడా స్తంభించిపోయే పరిస్థితి రానుంది. సంబంధిత ఉన్నతాధికారులు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టి ప్రయాణికుల అవస్థలను తీర్చాల్సిన ఆవశ్యకత ఆర్టీసీ యాజమాన్యంపై ఉంది.

## మహిళల కళ్ళల్లో సంతోషం చూడాలనే...
## ట్రైకార్ రుణాలు అందజేసే కార్యక్రమంలో టిడిపి పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి గారు




**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 20**
అల్లూరి జిల్లా పాడేరు కూటమి ప్రభుత్వం యొక్క ఆశ ఆలోచన ఉద్దేశ్యం మహిళల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే ప్రభుత్వ ఆలోచనని చంద్రబాబు నాయుడు నిరంతరం మహిళల ఆర్థిక పురోభివృద్ధి గురించి ఆలోచన చేస్తూ ఉంటారని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు శ్రీమతి లిగిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. జీకే వీధి మండలంలో ట్రైకార్ రుణాలను మహిళ మండల సమైక్య సంఘాల సభ్యులకు సోమవారం అందజేశారు. ఆ మండలంలో 99 మంది సభ్యులకు 99 లక్షల రూపాయలు సంబంధించిన చెక్కును ఆమె అధికారులతో కలిసి అందజేశారు.
ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ మహిళల ఆర్థిక పురాభివృద్ధి గురించి నిరంతరం ఆలోచన చేస్తూ ఉంటారన్నారు. ఆరోజు పసుపు కుంకుమల కింద ప్రతి మహిళకు 20వేల రూపాయలు ఇచ్చింది చంద్రబాబు నాయుడు అనే విషయాన్ని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాలను స్థాపించింది కూడా ఆయనేనని అన్నారు. డ్వాక్రా సంఘాల వల్ల ఈరోజు మహిళలకు గౌరవం పెరిగిందన్నారు. డ్వాక్రా సంఘాల్లో ఉన్న సభ్యులు ఆర్థిక పురోభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ప్రతి విషయంలో వారి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుని ఆర్థిక వెసులుబాటు ఈ సంఘాల ద్వారా ఏర్పడిందన్నారు. అందుకే మనకు మంచి చేసిన వ్యక్తుల పట్ల మనం కూడా సదాభిప్రాయాన్ని కలిగి ఉండాలని వారికి అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.

## ప్రతి అపజయం వెనుకే ఘనమైన విజయం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి







**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 20**
ప్రతి అపజయం వెనుక ఘనమైన విజయం ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. సోమవారం నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్ హాల్ నందు పల్నాడు జిల్లా పరిధిలో ఇంటర్, 10వ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో షైనింగ్ స్టార్స్ ప్రతిభా పురస్కారాల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా నియోజకవర్గం వ్యాప్తంగా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 36 మంది విద్యార్థులను ఎంపిక చేయగా.., వారికి నగదు పురస్కరాలు. ప్రసంశ పత్రాలను అందించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఉపాధే లక్ష్యంగా చదువులు సాగించాలని సూచించారు. అలానే పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా అడుగులు పడాలని కోరారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యాశాఖ ఎంతో ఘనమైన ఉన్నతి సాధిస్తోందని, నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు విద్య సాగుతోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల్లో నేడు నో అడ్మిషన్ బోర్డులు వెలుస్తున్నాయంటే అక్కడ అందుతున్న విద్యకు అంత డిమాండ్ పెరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలను అభినందించిన విద్యాశాఖ అధికారులు
## 20 వేల నగదు, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం అందుకున్న ప్రతిభావంతులు






**పుల్లలచెరువు, జూలై 21 ( జనసముద్రం) :**
పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి “షైనింగ్ స్టార్స్2026“ అవార్డుకు ఎంపికైన పుల్లలచెరువు మండల విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు ఘనంగా అభినందించారు. మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం మండలానికి గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారులు ఎం. వెంకట భాస్కర్ మరియు ఎం. జె. ఇందిరా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన ప్రతి విద్యార్థికి రూ.20,000 నగదు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ అందజేయడం విశేషమన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సమానంగా ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం పుల్లలచెరువు మండల విద్యా ప్రగతికి నిదర్శనమని వారు తెలిపారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల నిరంతర శ్రమ ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇటువంటి అవార్డులు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించి, మరింత ఉన్నత ఫలితాలు సాధించేందుకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండలానికి మరిన్ని కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాబోయే విద్యా సంవత్సరాల్లో మరింత మంది విద్యార్థినీ విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డులు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని సూచించారు. షైనింగ్ స్టార్స్2026 అవార్డు గ్రహీతలు
టీ. పవన్ కుమార్ జిల్లా పరిషత్ హైస్కూల్ ( పుల్లలచెరువు ),
బి. విద్య జిల్లా పరిషత్ హైస్కూల్ ( పి. వి. పల్లి ),
ఎన్. ప్రవీణ్ కుమార్ రెడ్డి సిద్ధార్థ హైస్కూల్ ( ముటుకుల ),
పి. భార్గవి సిద్ధార్థ హైస్కూల్ ( ముటుకుల ),
ఎం. కార్తికేయ సిద్ధార్థ హైస్కూల్ ( ముటుకుల ),
ఆర్. మనోహర్ నాయక్ సిద్ధార్థ హైస్కూల్ ( ముటుకుల ),
పుల్లలచెరువు మండలం నుంచి ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మండల విద్యా రంగానికి మరింత ఉత్సాహాన్ని నింపిందని వారు అన్నారు.

# గిరిజన బాల,బాలికల కోసం నూతన వసతిగృహం ఏర్పాటు చేయాలి

- డిఆర్ఓ కె. అద్దెయ్యకు వినతి పత్రం అందజేత
- గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 20;**
నరసరావుపేటలోని తపాలా కార్యాలయం (పోస్ట్ ఆఫీస్) వెనుకాల ఉన్నటువంటి గిరిజన బాల, బాలికల వసతి గృహం గదులు తక్కువగా ఉన్నందున సరిపోవడం లేదు. ఉన్నతమైన విద్యను అభ్యసించేందుకు బాల,బాలికలు నరసరావుపేటకు ఎక్కువగా వస్తారు. ఇటీవల కాలంలో గదులు ఖాళీలు లేకపోవడంతో అద్దెలకు తీసుకొని ఉండాల్సిన దుస్థితి బాలికలకు నెలకొంది. బాల, బాలికల కోసం తక్షణమే నూతన వసతి గృహం ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా డీఆర్వో కె. అద్దెయ్యకు గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో ఏటువంటి కళాశాలలు లేకపోవడం వలన నరసరావుపేటలో ఉన్నతమైన విద్యను అభ్యసించేందుకు బాలికలు ఆసక్తి చూపుతున్నారని, ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి గిరిజన, బాల,బాలికులకు గిరిజన వసతి గృహం ఏర్పాటు అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బి.రాంబాబు నాయక్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పికిలిబాయికు ఎమ్మెల్యే పరామర్శ..!



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 20**
రెంటచింతల మండలం, తుమ్మకోట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మేగావత్ మంగ్లా నాయక్ తల్లి పికిలి బాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నరసరావుపేట సాయి తిరుమల హాస్పిటల్ నందు వైద్య చికిత్స చేయించుకుంటున్నారని తెలుసుకుని, ఆమెను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం పరామర్శించారు.
అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, వారి కుటుంబానికి సూచించారు.

## బీఆర్ఎస్ కరెంటు కోతలపై ధర్నా..
## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**ఎల్కతుర్తి, జూలై 20,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం బీఆర్ఎస్ నాయకులు కరెంటు కోతలను నిరసిస్తూ ధర్నా నిర్వహించి, అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు యూరియా కొరత, ప్రజలకు తాగునీటి సమస్యలు, కరెంటు కోతలు పెరిగాయని ఆరోపించారు. వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో విద్యుత్ కోతలు మరింత కష్టాలను తెచ్చిపెడుతున్నాయని అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించిన ఆయన, కన్నేపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.యూరియా బుకింగ్ పేరుతో కొత్త నిబంధనలు తీసుకువచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హయాంలో రైతులకు అవసరమైన సౌకర్యాలు ముందుగానే కల్పించేవారని, ప్రస్తుతం రైతులు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోడిశాల వినయ్ కుమార్ గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గుండేటి సతీష్, మండల యూత్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చెవుల తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాతురి శంకర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మదర్, మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్సవాలకు ఎల్ బి చర్ల పాఠశాల ఎంపిక




**నరసాపురం జులై 20 జనసముద్రం**
న్యూఢిల్లీకి చెందిన సీసీఆర్‌టీ జాతీయ సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వందేమాతరం గీతం 150 సంవత్సరాల వేడుకలు, మహాకవి కాళిదాసు జయంతి ఉత్సవాలకు ఎల్.బి. చర్ల ఏపీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల ఎంపికైంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రతిష్ఠాత్మక వేడుకల కోసం ఎంపికైన కేవలం రెండు పాఠశాలల్లో ఒకటిగా ఈ స్కూల్ నిలవడం విశేషం.ఈ ఉత్సవాల సందర్భంగా బేతపూడి విజయ్ కిరణ్ రచన, దర్శకత్వంలో రూపొందిన అద్దాల రాఘవరాజు నాటకాన్ని విద్యార్థులు ఇక్కడ ఘనంగా ప్రదర్శించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అద్దాల రాఘవరాజు దేశభక్తి, ఆయన చేసిన త్యాగాలను కళ్లకు కట్టేలా హృద్యంగా ఆవిష్కరించిన ఈ నాటకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ జిల్లా సమన్వయకర్త ఎస్. తబిత హాజరయ్యారు. నాటకాన్ని అద్భుతంగా పండించిన విద్యార్థులను, దర్శకుడిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తాయని చెప్పారు. అంతేకాకుండా భారతీయ సంస్కృతి, సాహిత్య వారసత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram